RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in


మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 82 | శనివారం, ఏప్రిల్ 27, 2024 | పేజీలు : 4

### మతం పేరిట ఓట్లడిగిన బిజెపి అభ్యర్థి తేజస్వీ సూర్య పై కేసు

బెంగళూరు: బిజెపి ఎంపీ అభ్యర్థి తేజస్వీ సూర్యపై ఓ కేసు నమోదయింది. ఆయన మత ప్రాతిపదికన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా ఓట్లడుగుతూ వీడియో పెట్టినందుకు కేసు బుక్ అయినట్లు ఎన్నికల సంఘం శుక్రవారం తెలిపింది. ఆయన కాంగ్రెస్ అభ్యర్థి సౌమ్య రెడ్డిపై పోటీ చేస్తున్నారు. ఆమె కర్నాటక రవాణా శాఖ మంత్రి రామలింగ రెడ్డి కూతురు. కర్నాటక ప్రధాన ఎన్నికల అధికారి దీనికి సంబంధించి 'ఎక్స్' లో పోస్ట్ పెట్టారు.

### హరీశ్ రావుపై సిఎం రేవంత్ రెడ్డి...

## సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మోసం చేయాలనుకున్న ప్రతిసారి హరీశ్ రావుకు అమరవీరుల స్థూపం గుర్తొస్తుందని ప్రశ్నించారు. హరీశ్ రావు.. పంద్రాగస్టులోగా రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతా రాజీనామాకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు సిఎం. హరీశ్ రావు సవాల్ ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. హరీశ్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారు.. రాజీనామా లేఖ అలా ఉండదన్నారు. స్పీకర్ ఫార్మాట్ లో లేకుంటే రాజీనామా చెల్లదని సూచించారు. హరీశ్ రావు రాజీనామా లేఖను తన మామ సీస పద్యమంత సైజులో రాసుకొచ్చారని ఎద్దేవా చేశారు. చాంతాడంత రాసి రాజీనామా లేఖ అంటారా? అని ప్రశ్నించారు. హరీశ్ రావు తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారినట్లుందన్నారు. అటు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై సిఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

### దూకుడు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి...

## పార్టీ నాయకులకు దిశా నిర్దేశం..



హైదరాబాద్: మాటకు మాట.. విమర్శకు ప్రతివిమర్శ.. ఎత్తుకు పైఎత్తుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దూసుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కనీసం 12 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తు అభ్యర్థుల కోసం ప్రచారం చేయడమే కాకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతులవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. వాటికి ముఖ్యమంత్రి కూడా ధీటుగా సమాధానం ఇస్తున్నారన్న అభిప్రాయం సర్వత్రా కలుగుతోంది. ఆ పార్టీ నాయకులు విసిరే సవాళ్లను కూడా ముఖ్యమంత్రి స్వీకరిస్తుండడం గమనార్హం. ఉదాహరణకు, ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామని ఇటీవల సీఎం చేసిన ప్రకటన క్రమంలో.. ఆలోగా రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాలు చేశారు.

## ఈటలకు మల్లారెడ్డి బూస్ట్



హైదరాబాద్: బిజెపి ఎంపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఏ మల్లా రెడ్డి ఓ పెళ్లి వేడుకల్లో రాజేందర్ వద్దకు వెళ్లి "నువ్వే గెలుస్తున్నావన్నా" అంటూ వ్యాఖ్యానించడం ఇప్పుడు వైరల్ గా మారింది. మల్కాజిగిరిలో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డితో ఈటల పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈటల గెలుస్తారని మల్లారెడ్డి అనడం వైరల్ గా మారింది.

### బీజేపీ అంటే...


## బ్రిటిష్ జనతా పార్టీ



హైదరాబాద్: కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై విరుచుకుపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనేది బిజెపి విధానమని సిఎం ఆరోపించారు. ఆనాడు బ్రిటీషర్లు సూరత్ చేరుకుని క్రమంగా దేశమంతా ఆక్రమించుకున్నారని, ఇప్పుడు సూరత్ వ్యాపారులు దేశాన్ని ఆక్రమిస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అంటే బ్రిటీష్ జనతా పార్టీ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బ్రిటీష్ వాల్ల వలే బిజెపి వాళ్లకు కూడా రిజర్వేషన్లు నచ్చవన్నారు. నేను ఉంటే తన కుట్రలు సాగవని కెసిఆర్, కెటిఆర్ భావిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను ఎంపి ఎన్నికల్లో మరోసారి తిప్పికొట్టాలని ప్రజలను సిఎం పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సైనికులు మరోసారి అవిశ్రాంతంగా పోరాడాలని రేవంత్ రెడ్డి కోరారు.

### దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి

## అమలు చేస్తాం



గుణ (మధ్యప్రదేశ్): ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన గ్యారెంటీ మేరకు దేశంలో ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి)ని బిజెపి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోని గుణ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే అశోక్ నగర్ జిల్లాలోని పిప్రయ్ ప్రాంతంలో ఎన్నికల ప్రచార సలో ఆయన ప్రసంగిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డు(షరియా చట్టాలు)ను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. బుజ్జగింపు కోసం రాహుల్ గాంధీ ఏమైనా చేయవచ్చని, కాని బిజెపి ఉన్నంత వరకు పర్సనల్ లా బోర్డును అనుమతించబోదని ఆయన చెప్పారు. ఉత్తరాఖండ్ తరహాలోనే దేశవ్యాప్తంగా యుసిసిని అమలు చేస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని, దీన్ని చేసి తీరతామని ఆయన స్పష్టం చేశారు.

## బిజెపి ప్లాన్..

### 30న అల్లాదుర్గంకు ప్రధాని మోడీ



సంగారెడ్డి: జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాలల్లో బిజెపి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 30న సభలో పాల్గొంటున్నారు. దీనికి గాను ఈ రెండు నియోజకవర్గాల సెంటర్ పాయింట్‌గా ఉన్న అల్లాదుర్గంను ఎంచుకున్నారు. ఈ ప్రాంతం జహీరాబాద్ పరిధిలో ఉన్నప్పటికీ మెదక్ నియోజకవర్గానికి పక్కనే ఉంటుంది. దీంతో వ్యూహాత్మకంగా ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ప్రదాని పాల్గొనే బహిరంగ సభా స్థలాన్ని ఇప్పటికే జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ పరిశీలించారు. పెద్ద ఎత్తున ఈ సభను నిర్వహించేందుకు బిజెపి నాయకత్వం యోచిస్తోంది. భారీ ఎత్తున జన సమీకరణను జరపడం ద్వారా ప్రత్యర్థులకు సవాల్ విసరాలని బిజెపి అభ్యర్థులు బిబి పాటిల్, రఘునందన్‌రావులు యోచిస్తున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు అభ్యర్థులు మండలాలు, నియోజకవర్గాల వారీగా పార్టీ శ్రేణుల సమావేశాలు పూర్తి చేశారు. కొన్ని మండలాల్లో ప్రచారం కూడా పూర్తయింది. ఇతర పార్టీల నుంచి చేరికలు కూడా జరిగాయి.

ప్రధాని సభను సక్సెస్ చేయడం ద్వారా తమ గెలుపును ఖాయం చేసుకోవాలని బిబి పాటిల్, రఘునందన్‌రావు భావిస్తున్నారు. రఘునందన్‌రావు తన తెలివి తేటలతో ప్రచార వ్యూహాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. రెండు సార్లు ఎంపిగా గెలిచిన అనుభవంతో బిబి పాటిల్ మరో సారి గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు ఖరారయిన షెడ్యూల్ ప్రకారం 30న మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని మోదీ సభ ఉంటుంది. దీనికి తగిన విధంగా బందోబస్తుకు పోలీస్ బలగాలు సిద్ధమవుతున్నాయి.

## జహీరాబాద్‌కు ఫార్మా సిటీ తెస్తాం..

## ఉద్యోగాలు ఇస్తాం : రేవంత్



జహీరాబాద్: సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రచార సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే అది కార్యకర్తల కష్టం, గొప్పతనమే అని కొనియాడారు. భుజం కాయలు కాసేలా కార్యకర్తలు పార్టీ జెండాను మోశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో రాజకీయంగా నష్టపోతామని తెలిసినా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చిన తర్వాత పదేళ్లు కేసీఆర్ చేతుల్లో తెలంగాణ కూరుకుపోయిందన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని రాష్ట్ర యువత ఉద్యమం చేసిందని, ఈ పదేళ్లలో కేసీఆర్ ఏనాడూ పేదల ఉద్యోగాల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎల్బీ స్టేడియంలో 25వేల మందికి నియామక పత్రాలు ఇచ్చామన్నారు. జహీరాబాద్‌కు ఫార్మా సిటీని తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, మనం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. నాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే ఆ ఇళ్లు డబ్బాలు అన్న కేసీఆర్ ఇన్నేళ్లలో ఇచ్చిన డబుల్ బెడ్రూంలు ఎన్ని అని ప్రశ్నించారు.

### ముస్లిం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి...

## కిషన్ రెడ్డి కౌంటర్



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. కాంగ్రెస్ ఇటలీ నేషనల్ కాంగ్రెస్‌గా మారిపోయిందని ఆరోపించారు. బీజేపీ పక్కా లోకల్ పార్టీ అని.. కాంగ్రెస్ పక్కా ఇటలీ పార్టీ అని కామెంట్ చేశారు. బీజేపీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ముస్లిం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన తీసుకొచ్చిందో చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ముస్లింలను బీసీల్లో చేర్చి బీసీలకు కాంగ్రెస్ తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో బీసీలకు అన్యాయం చేస్తోంది ఎవరో కాంగ్రెస్ పార్టీ చెప్పాలన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లీం రిజర్వేషన్లను తీసేస్తుందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. దీనిపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై నమ్మకం ఉంటే వెంటనే ముస్లీం రిజర్వేషన్లను రద్దు చేయాలని సవాల్ విసిరారు.

## సంపాదకీయం

# గ్రామ రాజకీయాల స్థాయికి దిగజారిన రాష్ట్ర రాజకీయాలు!

వర్తమాన రాజకీయాలను చూస్తే ఐదారు దశాబ్దాల క్రితం గ్రామాల్లో నెలకొన్న పెత్తందారీ వ్యవస్థ రాజకీయాలను జ్ఞప్తికి తెస్తున్నాయి. ఎందరెందరో ప్రముఖ నాయకులు నిస్వార్థంగా రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించిన తెలుగు రాష్ట్రాలలో వర్తమాన రాజకీయాలు చూస్తుంటే జుగుప్సాకరమైన అసహనం, ఏమీ చేయలేని చేతకానితనం, భవిష్యత్తులో మరింకేమి కాబోతున్నదోనన్న ఆందోళన కలుగుతున్నదనడంలో బహుశా అతిశయోక్తి లేదేమో. ఇటీవల ఎన్నికల ప్రచారంలో ఉన్న ఒక రాజకీయ నాయకుడి మీద జరిగిన రాళ్ల దాడి ఘటననే తీసుకుంటే నమ్మశక్యం కాని సందేహంగా ఒకవైపు, ఒకవేళ అది నిజంగా ప్రతిపక్షంవారి పనే అయితే, ఇలాంటి చర్యలకు ప్రతిపక్షాలు పాల్పడవచ్చా అన్న మీమాంస మరోవైపు! రాష్ట్ర, దేశ రాజకీయాలలో దినదిన ప్రవర్ధమానమవుతున్న అసంబద్ధ ఆరోపణలు, ప్రత్యారోపణలు చూస్తుంటే అపనమ్మకమనే జీవాయుధం తీవ్రంగా పని చేస్తున్న రోజులు వచ్చాయనవచ్చు. ఈ తరహా దాడులు, 'కుళ్లు రాజకీయాలు' ఒకప్పుడు గ్రామ రాజకీయాలకే పరిమితమయ్యేవి. ఇప్పుడవి దేశ, రాష్ట్ర రాజకీయాలలో సర్వసాధారణమైపోయాయి. ఈ సందర్భంగా ఐదారు దశాబ్దాల క్రితం అలనాటి ఖమ్మం జిల్లా, ఖమ్మం సమితి, గ్రామ రాజకీయాలు జ్ఞప్తికి వస్తున్నాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐఎం) మద్దతుతో శీలం సిద్దారెడ్డిబీ కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) మద్దతుతో జలగం వెంగళరావు వర్గాలుగా చీలిపోయారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో పెత్తందారుల కక్షలు కార్పణ్యాల వాతావరణం ఉండేది. మా గ్రామంలో కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐఎం) అభిమానులు ఉన్నప్పటికీ భూస్వాములకు భయపడి నిశ్శబ్దంగా ఉండిపోయేవారు. పంచాయితీ ఎన్నికలలో పోటీకి దిగే సాహసం చేయక పోయేవారు. నివురుగప్పిన నిప్పులా వ్యాపిస్తున్న తమమీద ఉన్న వ్యతిరేకత ఏ క్షణాన బహిర్గతమవుతుందో అన్న భయంతో, కమ్యూనిస్ట్ భావజాల కుటుంబ నేపథ్యం కలిగిన ఒక పెద్దమనిషిని, పెత్తందారీ గ్రామరాజకీయాలను నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీస్సులతో గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకునే వారు. గ్రామ నాయకత్వం జలగం వర్గానికి చెందిన వ్యక్తిగా చాలా మంచివాడైన గ్రామ పోలీసు పటేల్ చేతుల్లో ఉండేది. పంచాయితీ ఎన్నికల తేదీ ప్రకటించగానే, రచ్చబండ దగ్గర అతడు నిర్ణయించిన అభ్యర్థి పేరే ప్రకటించి, గ్రామస్థుల ఆమోదం 'మూజువాణీ' పద్ధతిన పొంది, ఆయననే ఏకగ్రీవంగా సర్పంచ్?గా ఎన్నుకునేవారు. గ్రామ రాజకీయాలను ఆసరాగా చేసుకుని, పెత్తందారులను అడ్డం పెట్టుకుని, గూండాగిరి చేస్తూ ఒక వ్యక్తి పటేల్‌కు సన్నిహితంగా వుంటూ, అతడి అండ చూసుకుని అందరి మీద పెత్తనం చేసేవాడు. తాగుడుకు బానిసై, గ్రామంలో ఇష్టారాజ్యంగా ప్రవర్తించేవాడు. సినిమాల్లో వలె పటేల్ అతడి ద్వారా పెత్తనం చెలాయించేవాడు. చివరకు ఇద్దరికీ బెడిసి ఒకరిని మరొకరు బెదిరించుకోవడం, పటేల్ మరో అనుచరుడు సైకిల్ చైన్‌తో అతడిని చితకబాదడం, మొత్తం వ్యవహారాన్ని పటేల్ తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేయడం ఫక్తు గ్రామ రాజకీయాల స్థాయిలో జరిగాయి. వర్తమాన రాష్ట్ర స్థాయి రాజకీయాలు ఈ స్థితిలోకి వచ్చాయిప్పుడు. తమపక్షంలో లేని వారిని, రానివారిని హింసకు గురిచేయడమే ఇప్పటి రాజకీయంగా మారింది! మొత్తం మీద గ్రామంలోని ఒకరిద్దరు మోతుబరి రైతులు, పటేల్ పెత్తనం చెలాయించడం విషయంలో ఆగ్రహంగా ఉన్న అతడి మాజీ అనుయాయి, సైకిల్ చైన్ దెబ్బలు తిన్న వ్యక్తి, గ్రామానికి చెందిన పలువురు ఉత్సాహవంతులైన యువకులు, చేతులు కలిపారు. 'పసుపు బియ్యాల'తో ప్రమాణం చేశారు. (ఇలాంటి ప్రమాణాలు ఇటీవల కాలంలో రాష్ట్ర స్థాయి రాజకీయాలలో ఆనవాయితీ అయిపోయింది. తడిగుడ్డలతో దేవాలయాలలో, స్వంత పిల్లల మీద, ఇలా రకరకాల విధాలుగా చోటుచేసుకుంటున్నాయి). పంచాయితీ ఎన్నికలు రావడంతో పల్లెటూరి రాజకీయానికి తెరలేచింది. అప్పట్లో మూడంచెల పంచాయితీ వ్యవస్థ ఉండేది. గ్రామంలో మొదలు ఎన్నికలు జరిగేవి. వార్డు సభ్యులను ఎన్నుకునేవారు. ఓటింగ్ వార్డు వారీగా జరిగేది. అదే రోజు సాయంత్రం గెలిచిన వార్డు సభ్యులంతా సాధారణ మెజారిటీ పద్ధతిలో సర్పంచ్‌ను ఎన్నుకునేవారు. కొద్ది రోజుల తరువాత సర్పంచ్‌లంతా కలిసి సమితి అధ్యక్షుడిని ఎన్నుకునేవారు. ముందుగా సమితికి ఆరుగురు కో-ఆప్టెడ్ సభ్యులను ఎన్నుకుని, అంతా కలిసి సమితి అధ్యక్షుడిని రహస్య బాలెట్ ద్వారా ఎన్నుకునేవారు. కో-ఆప్ట్ చేసుకున్న సభ్యులకు కూడా సమితికి పోటీ చేసే అర్హత ఉంటుంది. ఆ తరువాత సమితి అధ్యక్షులంతా కలిసి ఇదే ప్రక్రియలో జిల్లా పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకునేవారు. అక్కడా కో-ఆప్టెడ్ సభ్యులను ఎన్నుకునే పద్ధతి ఉంటుంది. జిల్లా పరిషత్ చైర్మన్‌ది చాలా పవర్‌ఫుల్ హోదా.

కొందరు కాబినెట్ మంత్రులుగా రాజీనామా చేసి, జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాలున్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్లకు ఎంత పలుకుబడి ప్రాబల్యం వుండేదంటే, వాళ్ల అంగీకారం లేకుండా ముఖ్యమంత్రి కావడం కూడా కష్టంగా ఉండేదారోజుల్లో. ఒకే ఒక్క గ్రామ సర్పంచ్ జిల్లా పరిషత్ ఎన్నికల భవితవ్యాన్ని మార్చగలిగే స్థితిలో ఉండేవారు అప్పుడప్పుడూ.

# అందరం ఏకమై ఈ ప్రభుత్వం మెడలు వంచాలి

**మహబూబ్‌నగర్:** బస్‌యాత్రలో భాగంగా కేసీఆర్ మూడోరోజు మహబూబ్‌నగర్‌లో పర్యటించారు. క్లాక్‌టవర్ వద్ద జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి ఐదునెలు అవుతొంది. మాకు ఓటు వేస్తే మొత్తం క్షణాలమీద చేస్తమని చెప్పారు. మరి రైతుబంధు అందరికీ వచ్చిందా..? రూ.15వేలు ఇస్తామన్నడు ఇచ్చారా..? రూ.2లక్షల రుణమాఫీ అయ్యిందా? అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అని ప్రశ్నించారు. వడ్లకు బోనస్ అన్నిరు.. ఆడపిల్లలకు స్కూటర్లు కొని ఇస్తం అన్నరు.. కల్యాణలక్ష్మి తులం బంగారం కలిపి ఇస్తా అన్నడు. మహిళలకు రూ.2500%ౌ% ఆసరా పెన్షన్ రూ.4వేలు.. ఇట్ల ఎన్ని హీమీలు ఇచ్చిండు ఒక్కటైనా చేసిండా అటూ కేసీఆర్ ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్ ఇస్తలేరు. మనం రూ.20లక్షల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పెట్టినం. ఐదునెలల నుంచి బంద్



పెట్టారు. ఈ విధంగా ప్రతి విషయంలో మోసం. ప్రతీ స్కీమ్‌లో ధగా.. అన్ని రకాలుగా నాశనం చేస్తున్నరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నా కండ్ల ముందటనే.. తెలంగాణను ఇలా నాశనం చేస్తామంటే కేసీఆర్ యుద్ధం చేస్తడు తప్ప నిద్రపోడు. ఆనాడు అంత కష్టపడి.. ప్రాణాలకు తెగించి.. చచ్చిపోయినా ఫర్వాలేదని ఆమరణ నిరాహార దీక్ష చేసి మీ అందరి తోడు తెలంగాణ తెచ్చిన. తెలంగాణ నా కండ్ల ముందటే నాశనమైపోతే చూస్తూ ఊరుకోవాల్నా? ఎలాంటి పోరాటికైనా అందరూ తయారుగా ఉండాలి' అని కోరారు. ఈ ముఖ్యమంత్రిని హామీలు అమలు అమలు చేస్తలేవు అని ప్రశ్నిస్తే.. కేసీఆర్ గుండ్లపీకి గోళీలు ఆడుకుంట.. కేసీఆర్ నీ పేగులు తీసి మెడలో వేసుకుంట.. నీ ముడ్డిమీదున్న చెడ్డిగుంజుకుంట.. నిన్ను చర్లపల్లి జైలులో వేస్తా అంటున్నడు. ఇది మర్యాదనా?' అంటూ ప్రశ్నించారు. పది సంవత్సరాల పాలన ఎట్లా ఉండే ? కరెంటు ఎట్ల ఉండే? ఇవాళ వస్తుందా? మరి ఏం దుర్మార్గం ఇది. చేతనైత లేదా?%ౌ% ఒక పార్టీయేమో దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతది. ఇంకో పార్టీ దేవుడిపై ఒట్లుపెట్టి ఓట్లు అడుగుతుంది. ఈ ఓట్ల రాజకీయాలను నమ్ముతరా ఎవడైనా? అని అన్నారు. ఈ రెండు జాతీయ పార్టీలు ఏకమై ప్రాంతీయ పార్టీ బీఆర్‌ఎస్‌ను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతుందని కేసీఆర్ మండిపడ్డారు. 'ఇవాళ బీజేపోడు వస్తడు. రేపు కాంగ్రెసోడు వస్తడు. బీఆర్‌ఎస్‌కు బీజేపీ బీ-టీమ్ అంటడు. వాడువీనికి.. వీనికి వాడు అంటడు. ఈ రెండు పార్టీలు ఏకమై ప్రాంతీయ పార్టీని దెబ్బతీసి ఇక్కడ ప్రాబల్యం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నరు. రాబోయే రోజుల్లో రైతాంగం, మన యువత అందరం ఏకమై కులమతాలకు అతీతంగా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. మెడలు వంచాలంటే బీఆర్‌ఎస్‌కు బలం కావాలి. బీఆర్‌ఎస్‌కు మీరిచ్చేదే బలం. ఇక్కడ శ్రీనివాస్‌రెడ్డి గెలిస్తే మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్‌కు బలం వస్తుంది. బీఆర్‌ఎస్‌కు మీరిచ్చే శక్తి.. మీకే ఉపయోగపడుతుంది అని అన్నారు

# జాబ్ క్యాలెండర్ ఏమైంది జగన్: షర్మిల

అమరావతి: ఎపికి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో సిఎం జగన్ మోహన్ రెడ్డికి తెలియదా? అని ఎపిసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మల ప్రశ్నించారు. ప్రత్యేక హోదా వస్తే ఎన్ని ఉద్యోగాలు వస్తాయో తెలియదా?, జగన్ సిఎం అయ్యాక ప్రత్యేక హోదాను మరిచిపోయారని చురకలంటించారు. తిరువూరులో వైఎస్ షర్మిల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఐదేళ్ల నుంచి ప్రత్యేకహోదా ఊసే లేదని, మన బిడ్డల భవష్యత్‌పై జగన్ ఆలోచన చేయడం లేదని మండిపడ్డారు. సంక్రాంతి వచ్చినప్పుడల్లా జాబ్ క్యాలెండర్ అన్నారని, ఏమైందని, ఐదు సంక్రాంతిలొచ్చాయని, కానీ జాబ్ క్యాలెండర్ రాలేదు కానీ కోడిపందేలు జరిగాయని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇప్పుడు మేల్కొంటారా?, కుంభకర్ణుడైనా ఆరు నెలలకు లేస్తారని,



జగన్ ప్రభుత్వం ఎందుకు మేల్కోలేదని షర్మల విమర్శలు గుప్పించారు. మూడు రాజధానులన్నారని, ఒక్కటీ లేకుండా చేశారని, ఎపి రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారని, మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని సరైన వ్యక్తికి వేయాలని, జగన్‌ను నమ్మి గెలిపిస్తే నట్టేట ముంచుతారని షర్మల దుయ్యబట్టారు. జగన్ పాలనలో రైతులంతా అప్పులపాలయ్యారని, రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారని, ఏమైందని, ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ.3 వేల కోట్ల పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. పూర్తి మద్యపాన నిషేధమన్నారని, సర్కారే మద్యం అమ్ముతోందని, నాసిరకం మద్యం తాగి కిడ్నీలు పాడైపోయి చనిపోతున్నారని, బటన్ నొక్కితే వచ్చేది వంద రూపాయిలు కానీ జగన్ లాక్కుంటుంది వెయ్యి రూపాయలు అని ఆమె మండిపడ్డారు.

# మధ్యతరగతిపై 'వారసత్వ పన్ను' వేయాలనుకుంటున్న కాంగ్రెస్: నిర్మలా సీతారామన్

బెంగళూరు: మధ్యతరగతిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే 'వారసత్వ పన్ను'ను తేవాలని కాంగ్రెస్ తీవ్రంగా కోరుకుంటోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఆరోపించారు. ఆమె బెంగళూరులోని బీఈస్ కాలేజ్ లో ఓటేశాక ఈ విషయం చెప్పారు. అయితే వారసత్వ పన్ను తేవాలనుకుంటున్న ఆరోపణ విషయాన్ని కాంగ్రెస్ పదేపదే ఖండించింది. తామెక్కడా ఆ విషయాన్ని తమ మేనిఫెస్టోలో పేర్కొనలేదని కూడా వాదించింది. కానీ నిర్మలా సీతారామన్ వారసత్వ పన్ను వంటిదేదో కాంగ్రెస్ పార్టీ తేవాలనుకుంటోందని, దాని వల్ల గత దశాబ్ద కాలంగా భారత్ సాధించిన ప్రగతి నీరుగారిపోతుందని పేర్కొన్నారు. " 1968కి ముందు తప్పనిసరి డిపాజిట్ స్కీమ్ అనేది ఉండేదని నాకు గుర్తు. దాని ప్రకారం ప్రజలు 18 శాతం, 20 శాతం పొదుపు డిపాజిట్ చేయాల్సి ఉంటుండేది. అందులో కొంత తీసేసుకున్నారు. అప్పట్లో దానికి సంబంధించిన న్యాయం కూడా జరుగలేదు. సంపదను పెంచే వారిని శిక్షించడం



అంటే భారత్ ఇంత వరకు సాధించిన ప్రగతిని జీరోకు తీసుకెళ్లడమే. మళ్లీ మనం ఆ కాలానికే వెళ్లనున్నాము. అప్పట్లో కాంగ్రెస్ 90 శాతం పన్ను విధించేది. నాటి పన్ను విధానం గురించి నేటి తరానికి ఏమీ తెలియదు. కాంగ్రెస్ భారత్ ను పాలించిన కాలంలో మన ఆదాయంపై 90 శాతం పన్ను పడింది. అదో సోషలిస్ట మోడల్. కాంగ్రెస్ పార్టీకి ఆ విధానమే బాగుంటుంది. కాంగ్రెస్ తేవాలనుకుంటున్న వారసత్వ పన్ను మధ్య తరగతి ప్రజలను నేరుగా ప్రభావితం చేయగలదు. మధ్య తరగతి ప్రజలు చెమటోడ్చి, నానా కష్టాలు పడి తమకంటూ కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటారు. ఇల్లు కొనుకుంటారు. కొంత ఫిక్స్ డ్ డిపాజిట్ పెట్టుకుంటారు. కానీ ఇదంతా ప్రాపర్టీ ట్యాక్స్ పేరిట బట్టబయలు కాగలదు" అని ఆమె వివరించారు. దేశంలో ప్రజలు ప్రధాని మోడీయే కొనసాగాలని కోరుకుంటున్నారని కూడా ఆమె తెలిపారు. సుస్థిర ప్రభుత్వం కోసం ప్రజలు పెద్ద ఎత్తున ముందుకొచ్చి ఓటేయాలని నేను కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా సంపద పున:పంపిణీ గురించి మాట్లాడుతున్నారు. అమెరికాలో ఆయనే ఈ 'వారసత్వ పన్ను' భావనను పేర్కొన్నారు. ఆయన దీనిపై చర్చ జరగాలని కూడా కోరుకున్నారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ మరోలా వాదిస్తోందని సీతారామన్ వివరించారు.

# సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు

పాట్నా: ఇవిఎంల ద్వారా వేసే ఓటును ఓటర్ వెరిఫైయబుల్ ఆడిట్ ట్రెయిల్(వివిప్యాట్)తో క్రాస్ చెక్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం ప్రతిపక్షాలకు చెంపపెట్టని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఇందుకు గాను ప్రతిపక్షాలు దేశానికి క్షమాపణ చెప్పాలని కూడా ప్రధాని డిమాండ్ చేశారు. బీహార్‌లోని అరారియాలో శుక్రవారం ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగిస్తూ మన ప్రజాస్వామ్యానికి నేడు ఒక సుదినమని అన్నారు. ఇవిఎంల మీద ఏడ్చే ప్రతిపక్షాల మొహంపైన సుప్రీంకోర్టు చెంపదెబ్బ కొట్టిందని ఆయన చెప్పారు. మన ప్రజాస్వామ్యాన్ని, మన ఎన్నికల ప్రక్రియను ప్రపంచమంతా శ్లాఘిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం తమ రాజకీయ ప్రయోజనాల కోసం అప్రతిష్ట పాల్జేస్తున్నాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై మరోసారి ధ్వజమెత్తుతూ ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఓబిసిల హక్కులను లాక్కునేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని మోడీ ఆరోపించారు. తాను ఈ విషయాన్ని ఎంతో బాధ్యతతో చెబుతున్నానని ఆయన అన్నారు. భారత్‌లో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండకూడదని బాబా సాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పారని, కాని కాంగ్రెస్ మాత్రం మతపరమైన రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కర్నాటక తరహా రిజర్వేషన్ల విధానాన్ని దేశమంతటా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. ఓబిసి వర్గానికి ద్రోహం చేస్తూ



ఆర్థికపరమైన స్థితిగతులకు అతీతంగా కర్నాటకలోని ముస్లింలందరినీ ఓబిసి జాబితాలో చేర్చిందని ఆయన ఆరోపించారు. బీహార్‌లోని ఆర్‌జెడి-కాంగ్రెస్ కూటమిపై మండిపడుతూ వారికి భబూరతదేశ రాజ్యాంగమంటే ఏమాత్రం లెక్కలేదని ఆరోపించారు. దశాబ్దాలుగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా అడ్డుకున్నారని ఆయన చెప్పారు. ఇప్పుడు పేదలు, నిజాయితీపరులైన ఓటర్లకు ఇవిఎం బలం లభించడంతో ఇవిఎంల వదిలించుకోవడానికి ఆ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆయన చెప్పారు.

# మోడీ ఏ రోజైనా వేదికపైనే విలపిస్తారు



బిజాపూర్ (కర్నాటక) : ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఆరోపించారు. మోడీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. 'మోడీ మీ దృష్టిని మళ్లించే యత్నం చేస్తారు. కొన్ని సార్లు ఆయన చైనా, పాకిస్తాన్ గురించి మాట్లాడతారు, కొన్ని సార్లు మిమ్మల్ని కంచాలు కొట్టేలా చేస్తారు, మీ మొబైల్ ఫోన్‌లలో టార్చి లైట్ వెలిగించేలా చేస్తారు' అని ఆయన విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తొలి విడత తరువాత '400 మించి' సీట్లపై నుంచి ప్రధాని మోడీ దృష్టి మరలిందని కాంగ్రెస్ నాయకులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్య చేశారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

# మీ పవర్ సంగతి సోమవారం తేలుస్తాం: హైకోర్టు




ఓ వైపు ఢిల్లీ మున్సిపల్ స్కూళ్ల విద్యార్థులకు పుస్తకాల సమస్య ఉంది. మరో వైపు మీరు జైలులో ఉండి అధికారం చలాయిస్తామంటున్నారు. ఈ విధంగా అయితే తీవ్ర సమస్యలకు పరిష్కారం దక్కేది ఎప్పుడు అని ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్‌ను, ఆప్ ప్రభుత్వాన్ని నిలదీసింది. వేలాదిగా పిల్లలు ఎంసిడి స్కూళ్లలో చదువుకుంటున్నారు. వీరికి పుస్తకాల సరఫరా నిర్ణయం సిఎం నుంచి కొన్ని అనుమతుల తరువాతనే వీలవుతుందని విద్యాశాఖాధికారులు కోర్టుకు తెలిపారు. అయితే కేజ్రీవాల్ మద్యం స్కామ్ కేసులో ఇప్పుడు తీహార్ జైలులో ఉన్నారు. ఇప్పటివరకూ జైలులో నుంచి కేజ్రీవాల్ పాలన సాగించే విషయంలో తాము మర్యాదపూర్వకంగానే ఏదైనా జాతీయ ప్రయోజనాలు, జనం సమస్యలు కీలకమని చెపుతున్నామని, అయితే ఇప్పుడు విద్యార్థుల పుస్తకాల విషయం తమ ముందుకు వచ్చినందున ఇక తాము ఈ విషయంలో ఏదో ఒకటి తేల్చాల్సి ఉందని, దీనిపై సోమవారం తమ నిర్ణయం ప్రకటిస్తామని , తగు ఆదేశాలు వెలువరిస్తామని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ పిఎస్ అరోరాతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఈ దశలో ఢిల్లీ ప్రభుత్వ తరఫు న్యాయవాదిని ఉద్దేశించి 'మీ క్లయింట్‌కు కేవలం అధికారం చలాయింపుపైనే దృష్టి ఉన్నట్లుంది' అని వ్యాఖ్యానించింది. ఒక్కరి పవర్ కోసం వేలాది మందిని గాలికి వదిలిపెడుతారా? మీరు ఇంకా ఎంతగా అధికారం అనుభవించాలనుకుంటున్నారు? అని ప్రశ్నించింది.

# పాతబస్తీలో వినూత్న ప్రచారం



**హైదరాబాద్:** ఆమె దెబ్బకు పాతబస్తీలో పూనకాలు లోడింగ్ అన్నట్లు మారిపోయింది రాజకీయం. మొన్న మతపరమైన కట్టడంపై బాణం ఎక్కుపెట్టారని ఆరోపణలు వచ్చాయి. తర్వాత పతంగి అంతం చూస్తానంటూ పంతం పట్టారు. గాలి పటం ఎగరేస్తున్నట్టు యాక్షన్ చేసి, దాన్ని కట్ చేసినట్లు చూపించి.. బీజేపీ కేడర్‌లో కాక రేపారు. మాటల కంటే చేతలతోనే మంటలు రేపుతున్నారు. తన హావభావాలతో.. ఓల్డ్ సిటీలో కైట్ ఫైట్‌ని పీక్స్‌కి తీసుకువెళ్లారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ప్రచారం మామూలుగా లేదు. అందులోనూ రాజధాని నగరం హైదరాబాద్ లోని ఓల్డ్ సిటీలో ఎన్నికల ప్రచారం కాకరేపుతోంది. హైదరాబాద్ బీజేపీ అభ్యర్థులుగా ఇంతవరకు ఎంతమంది పోటీ చేసినా, ప్రచారం చేసినా.. ఆమెకు వచ్చిన క్రేజ్ మాత్రం నెక్ట్స్ లెవెల్ అంటున్నారు పబ్లిక్. ఆమె నన్ అదర్ దేన్ మాధవీ లత. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగినప్పుడు జనానికి పెద్దగా పరిచయం లేని పేరు. రాజకీయాలకు పూర్తిగా కొత్త ముఖం. అయితే ఇప్పుడు ఆమె పేరు తెలియనివాళ్లు తెలుగు రాష్ట్రాల్లోనే లేరు. ఇక జాతీయ స్థాయిలో కూడా మాధవీలత పేరు మార్మోగిపోతోంది. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మాధవీ లత ఏం చేయగలరు? అది మజ్లిస్ అడ్డా. ఒవైసీ గడ్డ అనుకున్నారు అంతా. అయితే ఇప్పుడు మాధవీలత ప్రచారం పాతబస్తీలో బీజేపీ కేడర్‌కు ఊపు తెస్తోంది. మజ్లిస్ ఎన్నికల గుర్తు పతంగి. దాన్ని చేతులతో ఎగరేసి కట్ చేసినట్లు చూపిస్తున్నారు మాధవీలత. నాకు మాటలు అక్కర్లేదు. చేతలు చాలు అంటూ మాధవీలత చేస్తున్న పొలిటికల్ యాక్షన్‌కు రియాక్షన్ కూడా అంతే తీవ్రంగా వస్తోంది. అయినా తగ్గేదే లా అన్నట్లు మాధవీలత దూసుకుపోతున్నారు. పాతబస్తీలో సరికొత్త రాజకీయ రంగు, రుచి, వాసన జనానికి చూపిస్తున్నారు. ప్రచారంతో పూనకాలు తెప్పిస్తున్న మాధవీలతపై కేసులు కూడా నమోదవుతున్నాయి. ఇక ఒవైసీ బ్రదర్స్ కూడా ఆమె మీద గరం గరం అవుతున్నారు. ఇదే తరుణంలో ఆయన కూడా కైట్ ను మరింత జోష్ గా ఆకాశంలో ఎగురవేస్తున్నట్లు చేతులతో హావభావాలను పలికించారు. ఇలా ఇరువురి మధ్య మాటల తూటాలు కాస్త సైగలతో దూసుకెళ్లిపోతోంది. దీనిని ప్రజలు ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నారు.


# రక్షణకు భారీగా 91 వేల కోట్ల డాలర్లు



**న్యూఢిల్లీ:** ప్రపంచంలో అన్ని దేశాలు ప్రస్తుతం రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇందుకోసం సైన్యానికి, ఆయుధాలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశాలు రక్షణకు ఎంత వ్యయం చేస్తున్నాయో స్టాక్ హోం అంతర్జాతీయ శాంతి పరిశోధక కేంద్రం(సిప్రి) తాజాగా నివేదిక విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం రక్షణ వ్యయంలో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ఈ దేశం రక్షణ కోసం 91 వేల కోట్ల డాలర్లు వెచ్చిస్తోంది. ఇక 2023 నివేదిక ప్రకారం భారత్ రూ.8,300 కోట్ల డాలర్లు ఖర్చు చేస్తుంది. మన దేశంలో ప్రపంచంలో రక్షణ వ్యయంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. రెండు, మూడో స్థానాల్లో చైనా, రష్యా నిలిచాయి. ఇక రక్షణ కోసం ప్రపంచ దేశాలు గతేడాది 2,44,300 కోట్ల డాలర్లు వెచ్చించాయని సిప్రి తెలిపింది. 2022తో పోలిస్తే ఆ మొత్తం 6.8% అధికమని పేర్కొంది. 2009 తర్వాత రక్షణ వ్యయం ఒక ఏడాదిలో ఇంత ఎక్కువ పెరగడం ఇదే తొలిసారని వెల్లడించింది. వరుసగా తొమ్మిదో ఏడాది ఈ వ్యయంలో పెరుగుదల నమోదైందని తెలిపింది. ఇక సిప్రి నివేదిక ప్రకారం.. భారత రక్షణ వ్యయం 2022తో పోలిస్తే 2023లో 4.2% పెరిగింది. 2014తో పోలిస్తే అది 44% పెరిగింది. సిబ్బంది, నిర్వహణ వ్యయాల పెరుగుదలే భారత రక్షణ వ్యయం అధికం కావడానికి ప్రధాన కారణం. 2023 నాటి మొత్తం మిలిటరీ బడ్జెట్లో వాటిదే మూడో వంతు వాటా. చైనా, పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో.. సాయుధ బలగాల సమర సన్నద్ధతను బలోపేతం చేసుకునేందుకు భారత్ ప్రాధాన్యమిస్తోంది. మిలిటరీ వ్యయంలో దాదాపు 22% బడ్జెట్‌ను రక్షణరంగ కొనుగోళ్లకు కేటాయిస్తోంది. అందులో 75% వాటా దేశీయ కొనుగోళ్లకే వెళ్తుంది. సిప్రి నివేదికలోని కొన్ని ముఖ్యాంశాలు..? రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఆసియా, ఓషియానా, పశ్చిమ ఆసియాలో భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా గతేడాది ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యయం పెరిగింది.? అమెరికా రక్షణ వ్యయం 2022తో పోలిస్తే నిరుడు 2.3% పెరిగింది. 2014తో పోలిస్తే ఆదేశ రక్షణ వ్యయంలో పెరుగుదల 9.0%గా ఉంది.? సైనిక వ్యయం పరంగా ఉక్రెయిన్ గతేడాది ప్రపంచంలో 8వ స్థానంలో నిలిచింది. 2023లో ఈ రంగంపై ఆదేశం అత్యధికంగా ఖర్చు చేసింది. మొత్తం 6,490 కోట్ల డాలర్లు వెచ్చించింది. రష్యా రక్షణ వ్యయంలో ఇది 50 శాతం మాత్రమే.

# నేతల భావ దారిద్ర్యం.. ఓటర్ల ఉదాసీనత

అడుగు బయటికి పెడితే చాలు, వేడి గాలులు వేగంగా ముఖానికి తగులుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో సహా అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 46 డిగ్రీల మధ్య కొనసాగుతున్నాయి. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ (ఎన్డీఎంఏ) ప్రజలను హెచ్చరించింది. ఇలాంటి పరిస్థితుల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో నేతలు తమ భవిష్యత్తును పరీక్షించుకునేందుకు ప్రజల మధ్య చెమటోడ్చి తిరుగుతున్నారు. చాలా చోట్ల ఎండిపోతున్న పంటలు, బోరు బావులు, కరువు పరిస్థితులు, మంచినీటి సమస్య, విద్యుత్ కోతల మధ్య ప్రజలు నేతల ప్రసంగాలను ఉదాసీనంగా వింటున్నారు. ఒకరు సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే మరొకరు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారు. రైతులు, రైతుకూలీలే కాక, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న రోడ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు. ప్రయాణీకులకోసం ఆశగా ఎదురు చూసే ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికులు, సెవెన్ సీటర్లు నడుపుకునేవారు, జోమాటో, స్విగ్గీ వంటి సంస్థల్లో పనిచేసే ప్లాట్ ఫారమ్ వర్కర్లు మండుటెండల్లో జీవనోపాధి చేసుకోవాల్సిందే. నీతీ ఆయోగ్ నివేదిక ప్రకారమే వీరు మొత్తం శ్రమజీవుల్లో 80 శాతం పైగా ఉంటారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వీరి జీవన పరిస్థితులు మెరుగుపడే అవకాశాలు తక్కువే. ఈ పరిస్థితుల్లో తొలి దశలో 102 స్థానాలకు జరిగిన ఎన్నికలు చాలా పేలవంగా, అనాసక్తికరంగా జరగడంలో ఆశ్చర్యం లేదు. గతంలో కంటే ఈసారి నాలుగు శాతం తక్కువే ఓటింగ్ జరిగింది. దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడిందని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఇవే చివరి ఎన్నికలు అని ఇండియా కూటమి ప్రచారం చేస్తే, ఒక అధునాతన భారత నిర్మాణం కోసం తాను కృషి చేస్తున్నానని, 2047 కల్లా అగ్రరాజ్యంగా మార్చడమే తన లక్ష్యమని మోదీ ప్రచారం చేస్తున్నారు. కాని ఈ ప్రచారాలేవీ ఓటర్లపై ప్రభావం చూపడం లేదు. దేశ భక్తి, జాతీయ వాదం, వికసిత్ భారత్, సామాజికన్యాయం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఫాసిజం, లౌకిక వాదం వంటి పదాలు నేతల పెదాల నుంచి బయటపడి గాలిలో కలిసిపోతున్నాయి. కాని ఓటర్లు నిర్లిప్తంగా, నిర్వికారంగా, నిశ్చల దృక్కులతో అన్ని ప్రసంగాలను వినడం తప్ప చేయదగింది ఏమీ లేదు. మండుటెండలు, తమ ఈతిబాధల కన్నా నాయకుల భావ దారిద్ర్యాన్ని చూసే ఎన్నికల పట్ల వారు ఏవగింపు ప్రదర్శిస్తున్నారేమో అనిపిస్తోంది. గత ఎన్నికల్లో బీజేపీ మొత్తం సీట్లు గెలుచుకున్న మధ్యప్రదేశ్‌లో 20 ఏళ్లలో తొలిసారి తక్కువ ఓటింగ్ జరిగింది. రాజస్థాన్‌లో ఓటింగ్ 64 నుంచి 57 శాతానికి పడిపోయింది. బిహార్ లాంటి చోట్ల కేవలం 53 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. మోదీ అనేకసార్లు పర్యటించినా తమిళనాడులో గతంలో కంటే తక్కువ ఓటింగ్ శాతం నమోదైంది. కేవలం వేడి గాలులు, మండుటెండల వల్ల ఓటింగ్ శాతం తగ్గిందేమో అనుకుంటే ఉత్తరాఖండ్ వంటి పర్వత ప్రాంతాల్లో కూడా గతంలో కంటే ఆరు శాతం తక్కువగా నమోదైంది. ఓటు హక్కు విలువ గురించి సినిమా తారలనుంచి ఎందరో సెలబ్రిటీలతో ఉధృతంగా ప్రచారం చేయించినా ప్రయోజనం కనపడడం లేదు. తన అద్భుత ప్రసంగాలకు ప్రజలు పరవశులై భారత దేశాన్ని శక్తిమంతమైన దేశంగా మార్చేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తారని భావించి పెద్ద సంఖ్యలో ఓటు వేస్తారని భావించిన మోదీ మొదటి దశలో ఓటింగ్ జరిగిన తీరును చూసి నిరాశకు గురయ్యే ఉంటారు. యువ ఓటర్లను, ప్రధానంగా తొలిసారి ఓటర్లైన వారిని ఆకర్షించేందుకు ఆయన పదే పదే చేసిన ప్రసంగాలు వృథా అయినట్లు కనిపిస్తోంది. నిజానికి 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువతలో కేవలం 38 శాతం మంది మాత్రమే ఓటు హక్కుకు నమోదు చేసుకోవడమే ఈ దేశంలో యువతలో ఎన్నికల రాజకీయాల పట్ల ఏర్పడుతున్న అనాసక్తికి నిదర్శనం. మోదీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆయన ఎక్కడకు వెళ్లినా 'మోదీ, మోదీ' అని నినాదాలిచ్చిన యువత ఎక్కడకు వెళ్లింది? మోదీ పట్ల యువతకు ఆసక్తి తగ్గిపోతోందా? పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు, మోదీ ఏకఛత్రాధిపత్యం, ఎన్నికల్లో అక్రమాలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధుల కొనుగోళ్లు, ప్రభుత్వ దర్యాప్తు సంస్థల దుర్వినియోగం ఇవన్నీ ప్రజలకు ముఖ్యంగా యువతకు వ్యవస్థల తీరు పట్ల ఏహ్యాభావం పుట్టిస్తున్నాయా? ఎన్నికల ప్రక్రియ ఒక ప్రహసనంగా మారడం కూడా ఓటర్ల ఉదాసీనతకు కారణమేమో. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడాల్సి ఉన్నప్పటికీ సూరత్‌లో బీజేపీ అభ్యర్థి ముఖేశ్ దలాల్ గెలిచినట్లు ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగా ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి నిలేష్ కుంభాని తనను ప్రతిపాదించిన ముగ్గురిలో ఒక్కరిని రిటర్నింగ్ అధికారి ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దీనితో ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు. ఆ వెంటనే పోటీలో ఉన్న బిఎస్‌పి అభ్యర్థి సహా మిగతా 8 మంది నాటకీయంగా తమ నామినేషన్లనూ ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామం తర్వాత నీలేష్ కుంభానీ అదృశ్యమయ్యారు. ఎవరికీ ఫోన్‌లో కూడా దొరకకుండా తప్పించుకున్నారు. ఆయన ఇంటిముందు కాంగ్రెస్ కార్యకర్తలు ధర్నా చేసినా ఫలితం లేకుండా పోయింది. ఆయన ఏదో ఒకరోజు సుముహూర్తంలో బీజేపీలో చేరడం ఖాయమని వార్తలు వస్తున్నాయి. మోదీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ ఎన్నికల్లో బీజేపీకి తొలి విజయం ఈ రకంగా లభించింది. నెలన్నర క్రితం చండీగఢ్ మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీకి మేయర్ పీఠం దక్కేందుకు రిటర్నింగ్ అధికారి స్వయంగా బ్యాలట్ పత్రాలను చెరిపేసిన ఉదంతం జనం మరిచిపోకముందే సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ గెలుచుకున్న తీరు ప్రజాస్వామ్య ప్రహసనానికి మరో నిదర్శనంగా నిలిచింది. మునిసిపల్ ఎన్నికలైనా, లోక్‌సభ ఎన్నికలైనా విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు బీజేపీకి ఆ లక్ష్యం ఎలాగైనా సాధించేందుకు ప్రయత్నిస్తుంది. అందుకు అవలంబించే మార్గాలపై ఎన్ని తీవ్ర విమర్శలు ఎదురైనా అది విననట్లు నటిస్తుంది. మొదటి దశ ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి గురించి, ప్రతిపక్షాల కూటమి లోపాల గురించి ఎక్కువగా మాట్లాడిన మోదీ రెండవ దశలో తన శైలిని మార్చి ప్రజలను మత ప్రాతిపదికన తన వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. నిజానికి ఇదే ఆయన సహజ శైలి. గుజరాత్‌లో ఈ శైలి వల్లనే ఆయన హిందువుల ఓట్లను పూర్తిగా తన వైపునకు తిప్పుకుని విజయవంతం కాగలిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంపదను ముస్లింలకు పంపిణీ చేస్తుందని, హిందువుల స్త్రీల మంగళ సూత్రాలపై కూడా కాంగ్రెస్ నేతల కళ్లు పడతాయని ప్రధానమంత్రి అంతటి స్థాయి వ్యక్తి ఉత్తరాదిన ఎన్నికల ప్రసంగాల్లో విమర్శించడం మత ప్రాతిపదికన ఓట్లను చీల్చే ప్రయత్నంలో భాగమేనని ఎవరికైనా అర్థమవుతుంది. ప్రజల కష్టార్జితాన్ని, విలువైన వస్తువులను చొరబాటుదారులకు, ఎక్కువ మంది సంతానం ఉన్న వారికి దోచి పెట్టాలని కాంగ్రెస్




ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. వివిధ సామాజిక వర్గాలకు జరగాల్సిన న్యాయం గురించి మాట్లాడుతూ, వనరుల పంపిణీలో ముస్లింలకు తొలి హక్కు ఉంటుందని మన్మోహన్ సింగ్ 18 సంవత్సరాల క్రితం క్రింద అన్న వ్యాఖ్యల్నీ మోదీ తనకు అనుకూలంగా మార్చుకున్నారు. జీ–20 లాంటి సమావేశాల్లో, సెమినార్లలో, మన్ కీ బాత్‌లో ఎంతో హుందాగా మాట్లాడుతున్నట్లు కనిపించే నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారం, ప్రత్యర్థులను ఎదుర్కోవడం వరకు వచ్చేసరికి ఆయనలో అపరిచితుడు కనిపిస్తారు. శ్రావణ మాసంలో ప్రతిపక్షనేతలు మాంసం తింటారనే వ్యాఖ్యల్నీ చేసేందుకు ఆయన వెనుకాడడం లేదు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న అనేక అంశాలను విస్మరించి, దాన్ని ముస్లింలీగ్ మేనిఫెస్టోగా అభివర్ణించారు. గుజరాత్ ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ప్రచారం చేసిన రోజుల నుంచి ఆయన ఈ వ్యూహాన్ని అవలంబిస్తున్నారు. మత ప్రాతిపదికన చేసే ప్రసంగాలకు ఒక స్థాయి అంటూ ఉండాలని ఆశించడం అమాయకత్వం. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా ఈ ప్రసంగాలకు అడ్డుకట్ట వేస్తుందని అనుకోవడం మరీ అమాయకత్వం. మోదీ వ్యాఖ్యల విషయమై ప్రతిపక్షాలు చేసిన ఫిర్యాదుపై మీడియా అడిగిన ప్రశ్నలకు కనీసం వ్యాఖ్యానించడానికి కూడా ఎన్నికల కమిషన్ నిరాకరించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లో ఓటింగ్ శాతం చూసిన తర్వాత హిందువులను ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టడమే సరైన మార్గమని మోదీ భావించి ఉంటారా అన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతోంది. గత ఎన్నికల్లో బీజేపీ మధ్యప్రదేశ్‌లో 29 సీట్లకు 28 సీట్లు, రాజస్థాన్‌లో 25కు 24 సీట్లు, ఉత్తరాఖండ్‌లో 5కు 5 సీట్లు గెలుచుకుంది.

# మంజీరాను తవ్వేస్తున్నారు...!



రోజురోజుకూ ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపినా అడ్డగోలుగా వాగులు, వంకలు తవ్వేస్తున్నారు. అడ్డు వచ్చిన వారిపై దాడులకు సైతం వెనుకంజ వేయడం లేదు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని మంజీరా తీర గ్రామాలైన తుక్కాపూర్, పైతర, ఏటిగడ్డమాందాపూర్, కోనాపూర్, హల్దీవాగు తీర గ్రామాలైన కొంగోడు, నాయిన్ జలాల్‌పూర్ గ్రామాల నుంచి అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. తుక్కాపూర్, పైతర గ్రామ శివారులో మూడు మీటర్ల లోతులో నుంచి కొంతమంది అక్రమార్కులు ఇసుకను తవ్వేస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని తుక్కాపూర్ గ్రామ రైతులు ఇటీవల తహసీల్దార్‌కు వినతిపత్రం సైతం అందజేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొంగోడు, నాయిన్ జలాల్‌పూర్ శివారులోని హల్దీవాగు నుంచి ఇసుకను కొల్చారం, కౌడిపల్లి, వెల్మకన్నె, లింగంపల్లి గ్రామాల్లో ట్రాక్టర్ ఒక్కంటికి రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అడ్డొచ్చిన పోలీసులపై సైతం దాడులకు ఇసుక మాఫియా వెనుకడుగు వేయడం లేదు. ఈయేడు హల్దీవాగులో ఇసుక తవ్వకాలతో బండరాళ్లు తేలాయి. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో రైతులు సాగుచేసిన వరి పొట్ట దశకు చేరుకునే సమయంలో ఎండిపోయింది.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. ఇంటర్ ఫలితాల్లో కేవలం 69.46 శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో ఫస్ట్ ఇయర్60.01 శాతం, సెకండ్ ఇయర్ 64.19 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది జనరల్ కోర్సులో రెగ్యులర్ విద్యార్థులు 4,01,445 మంది, ప్రైవేట్ విద్యార్థులు 54,228 మంది, వొకేషనల్ రెగ్యులర్ 42,723, ప్రైవేట్‌లో 3,884 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు..ఉదయం 11 గంటలకు హైదరాబాద్, నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. తెలంగాణ ఇంటర్ ఫస్టియర్ లో 60.01 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ విద్యార్థులు 64.19 శాతం పాసయ్యారని అధికారులు వెల్లడించారు. ఇంటర్ ఫలితాలను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ తోపాటు ఏబీపీ దేశంవెబ్‌సైట్‌లోనూ చూసుకోవచ్చు. ఇంటర్ సెకండియర్ ఫలితాల కోసం క్లిక్ చేయండి తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకు మొత్తం 9.80 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4.78 లక్షల మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు, 4.43 లక్షల మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు. గతేడాది మే 9న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేశారు. ఈసారి ఎన్నికల కారణంగా 15 రోజుల ముందుగానే ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ప్రకటిస్తున్నారు. విద్యార్థులకు సంబంధించిన మార్కుల మెమోలను నాలుగైదు రోజుల్లో అందుబాటులో ఉంచనున్నారు. ఒకవైపు పరీక్షలు జరుగుతుండగానే మార్చి 10 నుంచి మూల్యాంకన ప్రక్రియ ప్రారంభించిన అధికారులు ఏప్రిల్ 10తో మూల్యాంకనం ముగించారు. గత అనుభవాల దృష్ట్యా.. ఈసారి ఎలాంటి వాటికి అవకాశం ఇవ్వొద్దని ఇంటర్ బోర్డు సూచించింది. దీంతో జవాబు పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి తప్పులు దొర్లకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను కూడా నియమించింది. ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాత ఫలితాలను అప్‌లోడ్ చేశారు. మార్కుల నమోదుతో పాటు ఎలాంటి సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జవాబు పత్రాలను మూడేసి సార్లు పరిశీలించడంతో పాటు కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియ పూర్తిచేశారు. తాజాగా ఫలితాలను విడుదల చేశారు.


### ఏప్రిల్ 30న టెన్త్ ఫలితాలు

ఏపీలో ఇప్పటికే ఇంటర్, టెన్త్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16న ఇంటర్ ఫలితాలను, ఏప్రిల్ 21న పదోతరగతి ఫలితాలను అధికారులు వెల్లడించారు. కాగా తెలంగాణలో ఏప్రిల్ 24 ఇంటర్ ఫలితాలను వెల్లడించగా.. ఏప్రిల్ 30న పదోతరగతి ఫలితాలను వెల్లడించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణలో పదోతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తవడంతో.. మరోసారి పరిశీలించి ఫలితాలను అప్‌లోడ్ చేస్తున్నారు.

### దుమ్మురేపుతున్న అమ్మాయిలు


ఈసారి కూడా ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయి. ఫస్ట్ ఇయర్‌లో అమ్మాయిలు 68.95 శాతం, అబ్బాయిలు 51.05 శాతం ఉత్తీర్ణత పొందారు. సెకండ్ ఇయర్‌లో అమ్మాయిలు 72.53 శాతం, అబ్బాయిలు 56.01 శాతం ఉత్తీర్ణత పొందారు. జిల్లా వారిగా చూస్తే ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఫలితాల్లో 71.7 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 71.58 శాతంతో మేడ్చల్ రెండో స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతంతో మొదటి స్థానంలో ములుగు జిల్లా నిలిచింది. 79.31 శాతంలో మేడ్చల్ జిల్లా రెండో స్థానంలో నిలిచింది.

# హైకోర్టు తీర్పివ్వడంలేదంటూ సుప్రీంకోర్టుకు హేమంత్ సోరెన్



**న్యూఢిల్లీ :** తన అరెస్టును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పివ్వడంలేదంటూ ఝార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నగదు అక్రమ చలామణి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోరెన్‌ను అరెస్టు చేసింది. దీనిపై హైకోర్టు ఫిబ్రవరి 28న తన తీర్పును రిజర్వు చేసిందని అప్పటి నుంచి ఎటువంటి నిర్ణయాన్ని వెలువరించలేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనానికి సోరెన్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్ విన్నవించారు. అరెస్టును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 2న తాము సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టుకు వెళ్లాలని అప్పట్లో సర్వోన్నత న్యాయస్థానం సూచించిందని వివరించారు. ఆ ప్రకారం ఫిబ్రవరి 4న ఉన్నత న్యాయస్థానానికి వెళ్లామన్నారు. చివరకు ఫిబ్రవరి 27, 28 తేదీల్లో విచారణ జరిపిన కోర్టు ఇప్పటి వరకూ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించలేదని తెలిపారు. ఈ పరిస్థితిపై మళ్లీ హైకోర్టును ఆశ్రయించినా ఎటువంటి ఫలితం కనిపించలేదని సిబల్ ధర్మాసనానికి తెలిపారు. ఈ క్రమంలో పిటిషన్‌దారైన హేమంత్ సోరెన్ జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇలాగే ఉంటే ఎన్నికలు కూడా అయిపోతాయని, అప్పుడు మేం ఇంకెక్కడికి వెళ్లాలి? అంటూ ఆయన వాపోయారు.

## అమెరికా వైదొలగితే..
### ప్రపంచానికి ఎవరు నాయకత్వం వహిస్తారు



**వాషింగ్టన్ :** ఫ్లోరిడాలో జరిగిన ప్రచార సభలో డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచాధినేతగా అమెరికా ఉండాల్సిన అవసరం లేదని తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వాదిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ అదే జరిగితే ప్రపంచానికి ఎవరు నాయకత్వం వహిస్తారని తన మద్దతుదారులను ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తన గెలుపును కోరుకుంటున్నాయని బైడెన్ అన్నారు. జీ7, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాధినేతలు తన దగ్గరకు వచ్చి 'మీరే గెలవాలి' అని తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం నిలబడుతుందని వారు భావిస్తున్నారని పేర్కొన్నారు. యావత్ ప్రపంచం అమెరికావైపే చూస్తోందని చెప్పారు. ఎవరు గెలుస్తారనే అంశం కంటే.. ఈ ఎన్నికలు ఎలా జరగనున్నాయనే దానిపైనే అందరూ దృష్టి సారించారని తెలిపారు. తన ప్రచారం అద్భుతంగా సాగుతోందని బైడెన్ తెలిపారు. ఇప్పటి వరకు తమకు 500 మిలియన్ల డాలర్లకు పైగా విరాళాలు వచ్చాయని పేర్కొన్నారు. వీటిని 16 లక్షల మంది దాతలు అందించారని వెల్లడించారు. వీరిలో 97 శాతం మంది 200 డాలర్ల కంటే తక్కువ మొత్తంలోనే ఇచ్చారని చెప్పారు.

## కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం..!




**న్యూఢిల్లీ :** పంటల ధరలు, నదుల అనుసంధానంపై కేంద్రంలోని మోడీ సర్కారుకు వ్యతిరేకంగా తమిళనాడుకు రైతులు దేశరాజధాని న్యూఢిల్లీలో ఆందోళనకు దిగారు. సుమారు 200 మంది రైతులు జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారు. ఆందోళనకారులు.. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల పుర్రెలు, ఎముకలను తీసుకెళ్లి నిరసనలో ప్రదర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ సర్కారు హామీ ఇచ్చినా.. పంటలకు మాత్రం ధరలు పెంచటం లేదని రైతులు ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో పంటల లాభాలను రెట్టింపు చేస్తామనీ నదులను అనుసంధానం చేస్తామని ప్రధాని ప్రకటించారని నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్‌లింకింగ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యకన్ను ఒక ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వినకుంటే వారణాసి వెళ్లి మోడీపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆందోళనకారులు తెలిపారు. తమ డిమాండ్ల కోసం తాము ఇంతకు ముందు కూడా నిరసన తెలిపామని గుర్తు చేశారు. "మేము ప్రధానికి వ్యతిరేకం కాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం కలిగి లేము. మాకు ప్రధాని సహాయం కావాలి" అని అయ్యకన్ను అన్నారు.

## రూ.25 వేల కోట్ల స్కామ్ కేసులో సునేత్ర పవార్‌కు క్లీన్ చిట్....!



**ముంబయి :** లోక్‌సభ ఎన్నికల వేళ మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ. 25 వేల కోట్ల విలువైన కోఆపరేటివ్ బ్యాంక్ కుంభకోణం కేసులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సతీమణి, బారామతి ఎన్డీయే అభ్యర్థి సునేత్ర పవార్‌కు భారీ ఊరట లభించింది. మహారాష్ట్ర స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకులో జరిగిన స్కామ్‌కు సంబంధించిన కేసులో ముంబయి పోలీసు ఆర్థికనేరాల విభాగం దర్యాప్తు చేపట్టింది. ఈ ఏడాది జనవరిలోనే ముంబయి పోలీసులు క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారు. అయితే అందులోని వివరాలు తాజాగా బయటికొచ్చాయి. ఇందులో సునేత్ర పవార్, ఆమె భర్త అజిత్‌కు సంబంధించిన లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని తాము గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. అజిత్‌కు చెందిన జరందేశ్వర్ షుగర్‌మిల్‌కు జారీ చేసిన రుణాల విషయంలో బ్యాంకుకు ఎలాంటి నష్టం జరగలేదని నివేదికలో తెలిపారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ నివేదిక బయటికి రావడంతో మహారాష్ట్ర ప్రభుత్వం, భాజపాపైనా విపక్షాలు భగ్గుమన్నాయి. "ఈ కుంభకోణం గురించి గతంలో మోదీ మాట్లాడుతూ పవార్ కుటుంబం మొత్తం అవినీతిపరులని ఆరోపించారు. ఇప్పుడు వారు పార్టీ మారగానే పోలీసులు సునేత్ర పవార్‌కు క్లీన్ చిట్ ఇచ్చారు. అంటే భాజపాపై వాషింగ్ పౌడర్ వ్యాఖ్యలు నిజమేనని మరోసారి రుజువైంది" అని శివసేన యూబీటీ నేత ఆనంద్ దూబే ఆరోపించారు. తాజా ఎన్నికల్లో సునేత్ర పవార్ ఎన్డీయే తరఫున బారామతి స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.

## పాత కేసులో కొత్త చిక్కులు....



అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ పాత కేసులో కొత్త చిక్కులు ఎదుర్కొంటున్నారు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హష్ మనీ కేసు ఆయన మెడకు చుట్టుకుంటోంది. గత ఎన్నికల్లో ఆయన మోసానికి పాల్పడ్డారని ప్రాసిక్యూషన్ వాదిస్తుండగా.. ఇది కుట్ర అంటూ ఎదురుదాడి చేస్తున్నారు ట్రంప్. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ తరపున మరోసారి అధ్యక్ష ఎన్నికల బరిలో దిగిన డొనాల్డ్ ట్రంప్‌నకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. పోర్న్‌స్టార్‌తో అనైతిక ఒప్పందం కేసులో ఆయన చుట్టూ బలంగా ఉచ్చు బిగిస్తోంది. ఈ వ్యవహారంతో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మోసానికి పాల్పడ్డారన్నది ప్రాసిక్యూషన్ వాదన. 2016 ఎన్నికల ప్రచార సమయంలో.. శృంగార తార స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు ఇచ్చి ఆమెతో శారీరక సంబంధాన్ని బయటకు రాకుండా అనైతిక ఒప్పందం చేసుకున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు ట్రంప్.

## మా మ్యానిఫెస్టో చూస్తేనే మోడీకి దడ...!

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ 'విప్లవాత్మక' మ్యానిఫెస్టో చూసి మోడీ భయపడుతున్నారని ఆ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సామాజిక న్యాయ సదస్సులో గాంధీ మాట్లాడారు. 'కాంగ్రెస్ మ్యానిఫెస్టో మీకు నచ్చిందా? ప్రధాని మోడీ భయాందోళనకు గురికావడం మీరు చూస్తున్నారు. ఇది ఒక విప్లవాత్మక మ్యానిఫెస్టో' అని రాహుల్ అన్నారు. ఎన్నికల సభల్లో అబద్ధాలు చెప్పడం ద్వారా చరిత్ర మారదని రాహుల్ స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోట్లాది రూపాయలను కార్పొరేట్లు, కోటీశ్వర్లుకు బదిలీ చేసిందని, ఆ డబ్బులో కొంత మొత్తాన్ని అట్టడగున ఉన్న పేదలకు తిరిగి పంపిణీ చేయాలని కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెబుతుందని రాహుల్ వివరించారు.




## ఈ పోరాటం మహిళల భద్రత కోసం...!


బిజెపి చెప్తున్న మహిళా భద్రత ఒక జుమ్లా మాత్రమే. బిజెపి పాలనలో గత పదేళ్లలో దేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయంటున్నారు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలీ. దేశానికి పతకాలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీపై ఫిర్యాదులు చేసినా, నిరసన తెలుపుతున్నా ఇటు బిజెపి, అటు ప్రధాని మోడీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడిన నిందితులకు అనుకూలంగా మాట్లాడుతున్నారు. దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ఈ ఎన్నికలలో... ప్రజలకు అండగా నిలుస్తున్న, పోరాడుతున్న వామపక్షాలను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా వుందంటున్న మాజీ ఎంపీ, 'ఐద్వా' పూర్వ జాతీయ అధ్యక్షురాలు సుభాషిణీ అలీ 'దేశాభిమాని' ప్రతినిధితో ముచ్చటించారు. ఆ వివరాలు మోడీ నేతృత్వంలోని బిజెపి పాలనలో మహిళలభద్రతపై మీరేం అనుకుంటున్నారు?బిజెపి చెప్తున్న మహిళా భద్రత అనేది అబద్ధం. గత పదేళ్లలో భారతదేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి. నిందితుల్లో చాలా మంది బిజెపి వారేనన్న విషయాన్ని గమనించాలి. మహిళలపై దాడులు చేసేవారికి, మహిళలను చిత్రహింసలకు గురిచేసే వారికి రక్షణ కల్పించడమే బిజెపి వైఖరి. మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకున్న హింసను చూశాం. ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందక వారు నేటికీ శిబిరాల్లోనే తల దాచుకుంటున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై మహిళా రెజ్లర్లు నిరసన తెలుపుతున్నప్పటికి బిజెపి, ప్రధాని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మోడీ నియోజకవర్గమైన వారణాసిలో బిజెపి మహానగర్ ఐటీ సెల్ కన్వీనర్, అతని గ్యాంగ్ కలిసి ఓ ఐఐటీ విద్యార్థినిపై వేధింపులకు పాల్పడ్డారు. కేసు పెట్టకుండా ఫిర్యాదును వెనక్కి తీసుకోవాల్సిందిగా వారు ఆమెను ఒత్తిడి చేశారు. ఎట్టకేలకు విద్యార్థుల నిరసనలతో నిందితులను అరెస్ట చేశారు. హత్రాస్‌లో 19 ఏళ్ల దళిత యువతిపై నలుగురు అగ్రవర్ణాల వారు అత్యాచారానికి తెగబడడమేగాక, ఆమెను హత్య చేశారు. అయితే ఆ యువతి అబద్ధం చెప్పిందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నిందితులకు అనుకూలంగా మాట్లాడారు. బిజెపి ప్రభుత్వంలో మహిళలకు న్యాయం జరుగుతుందన్న, రక్షణ లభిస్తుందన్న విశ్వాసం లేదు. వారు మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ, వారసత్వ ఆస్తి హక్కును సైతం నిరాకరిస్తారు. మా పోరాటం మహిళల భద్రత కోసమే. న్యాయం కోసం మహిళలు చేస్తున్న పోరాటంలో వామపక్షాల పాత్ర ఏమిటి? మహిళల సమస్యలపై నిలబడేందుకు, అవసరమైన సహాయం అందించడానికి వామపక్షాలు ఎప్పుడూ సిద్ధంగా వున్నాయి. గుజరాత్ మారణహోమ సమయంలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో గురించి అందరికీ తెలిసిందే. ఈ దారుణం జరిగాక నిందితులను పట్టుకునేందుకు ఎనిమిదేళ్లు పట్టింది. ఘటన జరిగిన రెండో రోజున బృందా కరత్, మరియం ధావలే బిల్కిస్ బానోను కలిశారు. కేసు విచారణకు అన్ని విధాలా సహకరిస్తామని వారామెకు భరోసా ఇచ్చారు. అప్పటికి బిల్కిస్ బానోకు 21 ఏళ్ల. అయితే, నిందితులు 15 ఏళ్లుగా జైల్లో ఉన్నారని, వారు 'సంస్కారీ బ్రాహ్మణులు' అని పేర్కొంటూ గుజరాత్ ప్రభుత్వం వారిని నిర్దోషులుగా విడుదల చేసింది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట బురుజు నుంచి ప్రసంగిస్తూ బిజెపి పాలనలో మహిళలు సురక్షితంగా వున్నారని చెప్పుకున్నారు. కాగా, ఇది జరిగిన ఏడాదిన్నర తర్వాత నిందితులకు మళ్లీ జైలుశిక్ష విధించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశంలో మైనారిటీలపై జరుగుతున్న హింసకు సంబంధించి.. మైనారిటీల పట్ల మోడీ, బిజెపి అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను మనం అర్థం చేసుకోవాలి. కేరళకు వచ్చి తమకు నచ్చిన ఆహారం తినొచ్చని చెబుతున్న బిజెపి నేతలు ఉత్తరాదిలో మాత్రం అందుకు అనుమతించరు. ఇంట్లో గొడ్డు మాంసం వుందన్న సాకుతో మైనారిటీలను కొట్టి చంపిన ఘటనలు ఎన్నో వున్నాయి. మతం వారికి ఓట్లు రాబట్టే సాధనం. అంతేగాక, వారు చెప్తున్న అందరికీ న్యాయం అనేది ఒక హామీ మాత్రమే. మోడీ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గుజరాత్‌లో అల్లర్లు జరిగాయి. ఆయన ప్రధానమంత్రిగా వున్న సమయంలో మణిపూర్‌లో మైనారిటీ మహిళలను నగంగా వీధుల్లో ఊరేగించిన సంగతి కూడా గుర్తుంచుకోవాలి. ప్రధాన మీడియా బిజెపి గుప్పెట్లో వున్నందున మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తుందనే ప్రచారం జాతీయ మీడియాలో జరుగుతోంది. కాని వాస్తవం అది కాదు. దేశంలో ఆకలి, నిరుద్యోగం, మహిళల అభద్రత, నియంతృత్వ భయం వంటి అంశాలపై చర్చిస్తున్నారు. అంతేగాక రాజ్యాంగ హక్కుల నిరాకరణ, రాజ్యాంగ సంస్థల విధ్వంసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. విపక్షాల ఐక్యత అసాధ్యమైన ఉత్తరప్రదేశ్‌లో కొంతమేర ఐక్యత కుదురుతుందన్నది విపక్షాల ఆశ. బీహార్ లోనూ విపక్షాల కూటమిపై ఆసక్తి పెరిగింది. తొలి దశలో ఎన్నికలు పూర్తయిన తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని కూటమి గతం కంటే బలపడింది. ఈసారి బిజెపికి సీట్లు తగ్గుతాయనడంలో సందేహం లేదు. బిజెపికి వామపక్షాలు ఎలా ప్రత్యామ్నాయం కాగలవు? బిజెపికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సిపిఎం ఎప్పుడూ ముందుంటుంది. ఉదాహరణకు, సిఎఎ ని అమలు చేయబోమని కేరళ ముఖ్యమంత్రి మొదట ప్రకటించారు. సిఎఎ కి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రైతుల పోరాటంలో కిసాన్ సభ చురుకైన పాత్ర పోషిస్తోంది. కార్మికుల సమస్యలపై సిఐటియు సమరశీలంగా పోరాడుతోంది. ఇది ప్రజలు గమనిస్తూనే వున్నారు. దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఈ ఎన్నికలు కీలకమైనవి. ఈ సమయంలో... ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాలను శాసనసభలకు, లోక్‌సభకు పంపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# పానీపూరీ: ప్రాణాలకే ప్రమాదమా..…?



పానీపూరీ ఎంత రుచిగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ దీనిని ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు.అయితే నేటి కాలంలో చాలా మంది వ్యాపారులు స్వలాభం కోసం అన్నింటిని కల్తీ చేస్తున్నారు.చాలా సార్లు పానీపూరీ విషయంలో కూడా ఇలాంటి ఘోరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పానీపూరీని తయారు చేసే వారు నకిలీ మసాలాలను వాడుతున్నారని అలాగే పానీపూరీలో వేసే నీరు కూడా మురికి నీరు అని కలుషితమైన నీటిని పానీపూరీలో ఉపయోగిస్తున్నారని అలాగే పూరీ తయారీకి వాడే పిండిని కాళ్లతో తొక్కి తయారు చేస్తున్నారని ఇలా చాలా రకాల విషయాలు కూడా మనకు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చాయి. పైగా వీటికి సంబంధించిన వార్తలను ఫోటోలు, వీడియోల రూపంలో ఇప్పటికి మనం సోషల్ మీడియాలో చాలా చూస్తూనే ఉన్నాం.అలాగే పానీపూరీకి సంబంధించిన మరో దారుణమైన విషయం ఒకటి వెలుగులోకి వచ్చింది.ఈ పానీపూరీ నీళ్లల్లో యాసిడ్ కలిపి అమ్ముతున్నారని తాజాగా వెలుగులోకి వచ్చింది.ఎందుకంటే ఆ నీటిలో యాసిడ్ కలపడం వల్ల పానీపూరీ రుచి పెరుగుతుందని దీంతో తరుచూ ప్రజలు పానీపూరీని తినడానికి తమ్మ వద్దకే వస్తారు అనే దురుద్దేశంతో వ్యాపారులు ఇలా దారుణాలు చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. ఇంకా అలాగే మనం తినే పానీపూరీ నీటిలో యాసిడ్ కలిపారా లేదా అనే విషయాన్ని కూడా చాలా సులభంగా గుర్తించవచ్చని వారు నిపుణులు చెబుతున్నారు. పానీపూరీలో నీటి రంగు అనేది చాలా తేలికగా మారితే వారు నీటిలో యాసిడ్ కలపారని అర్థం. ఇంకా అలాగే స్టీల్ ప్లేట్ లో గనుక పానీపూరీని ఇస్తే ప్లేట్ పై తెల్లటి గుర్తులు కూడా ఏర్పడతాయి. దీనిని బట్టి కూడా నీటిలో యాసిడ్ కలపారని మనం పూర్తిగా అర్థం చేసుకోవచ్చు. ఇంకా అంతేకాకుండా యాసిడ్ కలిపిన పానీపూరీని తినప్పుడు మన దంతాలపై ఒకలాంటి పొర కూడా ఏర్పడుతుంది. ఇంకా అలాగే గొంతులో చికాకు, మంట, కడుపులో నొప్పి వంటి సమస్యలు కూడా మనకు తలెత్తుతాయి.కాబట్టి ఇటువంటి లక్షణాలను ఎవరైనా గుర్తిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రజలను కూడా అప్రమత్తం చేయడం మంచిది.

## ఉదయం లేచిన వెంటనే కళ్లను కడుగుతున్నారా...?



ఉదయం లేచిన వెంటనే చాలా మంది తమకు తెలియకుండానే కళ్లు కడుగుతుంటారు. అయితే ఇలా కళ్లను కడగడం మంచిదేనా? దీని గురించి నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి.ముఖ్యంగా కళ్ళు లేకపోతే మనం ఈ లోకాన్నే చూడలేము అందువలన కళ్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే ఉదయం లేచిన వెంటనే కొంత మంది నిద్ర రాకుండా ఉండటానికి కళ్లమీద నీళ్లను చల్లుకొని, కంటిని శుభ్రం చేసుకుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి చాలా హానికరం అంటున్నారు నిపుణులు. దీని వలన కంటి దురద లేదా కళ్లు పొడిబారడం లాంటివి జరుగుతాయంట. కళ్లలో తగినంత నీళ్లు ఉంటాయి. దుమ్ము లేదా ధూళిని శుభ్రం చేయడానికి కంటిలో నీరు సరిపోతుంది. కానీ మీరు తరచూ నీటితో కళ్లను శుభ్రం చేసుకోవడం వలన నీళ్లలోని దుమ్ము కళ్లలోకి చేరి, కార్నియా, కండ్లకలక వంటి సమస్యలు రావచ్చు. నీటిలోని బ్యాక్టీరియా వలన కంటిలోని సున్నితమైన పొరలు దెబ్బతింటాయి.

నీటిలో ఉండే బ్యాక్టీరియా, మలినాలు మీ కళ్ళ లోకి ప్రవేశించి కంటి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. దీని వలన ఇన్ఫెక్షన్, చికాకు కలిగే అవకాశం ఉంది. అదే విధంగా కంటిలో నీరు ఎక్కువగా ఉంటే అది మీ దృష్టిపై ఎఫెక్ట్ చూపెట్టవచ్చు. అందువలన కళ్లలో నీరు పోయకుండా, శుభ్రమైన గుడ్డను నీటిలో ముంచి కళ్లను శుభ్రం చేసుకోవాలంట. దీంతో రాత్రిపూట కళ్ల చుట్టూ ఉన్న మురికి పోవడమే కాకుండా, కళ్లు కూడా శుభ్రపడతాయి. కళ్లకు ఎలాంటి హాని ఉండదు.


# కీరదోస ఎక్కువగా తింటే కలిగే నష్టాలు...!

మన చుట్టూ దొరికేటువంటి పండ్లు , కాయగూరలలో మనకు తెలియని ఎన్నో లాభాలు ఉంటాయి. ముఖ్యంగా కీరదోస గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండరు. ఈ కీరదోషలో ఎక్కువగా విటమిన్ కె, సీ , పొటాషియం కాపర్ వంటివి ఉంటాయి.సాధారణ రోజులలో కంటే వేసవికాలంలో కీరదోషని తినడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ ఎండని తట్టుకొని 90% పైగా మన శరీరంలో నీటిని ఉంచేలా సహాయపడతాయి. దీనివల్ల శరీరం డిహైడ్రేట్ కూడా అవ్వదు. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కూడా కీరదోష చాలా సహాయపడుతుంది. కానీ కీరదోషను ఎక్కువగా తిన్నా కూడా చాలా నష్టాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వెల్లడిస్తున్నారు.దోసకాయలలో పొటాషియం చాలా ఎక్కువగానే లభిస్తుంది. ఇది రక్తపోటు నియంత్రణించడానికి కూడా ఉపయోగపడుతుంది. అయితే వీటిని ఎక్కువగా తినడం వల్ల హైపర్ కలేమియా వంటి అనారోగ్య సమస్యలు చుట్టూ ముడుతాయట. ఇది ఎక్కువగా కిడ్నీల పైన తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని తెలుపుతున్నారు. అలాగే కాళ్లు తిమ్మిర్లు పట్టడం గ్యాస్ వంటి సమస్యలు కూడా ఎక్కువ అవుతాయి. దోసకాయ ఆహారం తినకుండా తింటే మలబద్ధక బారిన పడతారట. ఎందుకంటే ఇది సులభంగా జీర్ణం అవ్వదని తెలుపుతున్నారు. నీరు అధికంగా ఉండే దోసకాయ శరీరాన్ని డిహైడ్రేట్ చేస్తోంది. దోసకాయలో ఉండే గింజలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీనిని అధికంగా తినడం వల్ల డిహైడ్రేషన్ బారిన కూడా పడతారట. దోసకాయ ఎక్కువగా చల్లదనాన్ని కలిగి ఉంటుంది. దీని వల్ల జలుబు గొంతు నొప్పి దగ్గు వంటివి కనిపిస్తాయి. దోసకాయని ఎక్కువగా తినడం వల్ల గర్భిణీ స్త్రీలకు చాలా




సమస్యలు ఎదురవుతాయట. ఇందులో ఉండే నీరు తరచూ మూత్రవిసర్జన సమస్యకు దారితీస్తాయి. అంతేకాకుండా అజీర్ణాన్ని కూడా పెంచడంతోపాటు తల్లి బిడ్డ ఆరోగ్యం పైన తీవ్రమైన ప్రభావాన్ని కూడా చూపుతుంది. అందుకే దోసకాయను ఒక మోస్తారు తినడం చాలా మంచిది.

# లివర్ జబ్బు ఈజీగా తగ్గాలంటే...?



కాలేయం మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఎందుకంటే ఇది మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తుంది. హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో, శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేయడంలో ఇలా అనేక రకాల విధులను కాలేయం నిర్వర్తిస్తుంది.నేటి కాలంలో ఆహారపు అలవాట్ల కారణంగా మనలో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. అధిక బరువు, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది.అయితే తగిన ఆహారాలను తీసుకుంటూ జీవనశైలిలో మార్పు చేసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతో సహాయపడుతుంది. కాలేయాన్ని సంరక్షించే ఎంజైమ్ లు వెల్లుల్లిలో ఎక్కువగా ఉంటాయి. అలాగే ఆకుపచ్చ కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఇవి కాలేయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే విటమిన్ సి ఎక్కువగా ఉండే సిట్రస్ జాతి పండ్లను తీసుకోవాలి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉత్తమంగా పని చేస్తాయి.నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి కాఫీ ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ తో పాటు పాలీఫినాల్స్, కెఫిన్, మిథైల్క్సాంథైన్, లిపిడ్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి.

## థైరాయిడ్ తగ్గాలంటే..?



థైరాయిడ్ సమస్యకు బచ్చలికూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుపచ్చటి కూరగాయలతో చేసిన జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే.. ఖచ్చితంగా మంచి ఉపశమనం లభిస్తుంది.ఎందుకంటే పచ్చటి ఆకు కూరల రసంలో వైద్యం చేసే గుణాలు పుష్కలంగా ఉన్నాయి.దీంతో పాటు దోసకాయ లేదా నిమ్మరసం కూడా తాగొచ్చు.బాదం పాలు శరీరంలో మంటను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. పాలు లేదా పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారు బాదం పాలు తాగవచ్చు. స్మూతీస్ కాకుండా, మీరు టీ, కాఫీ, బాదం పాలను తాగితే మంచిది.అలాగే అశ్వగంధ, శతావరి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో ఈ రెండు మూలికలతో చేసిన టీని చేర్చుకోవటం మంచిది. కావాలంటే మీరు గ్రీన్ టీ కూడా తాగవచ్చు. మీరు ఖాళీ కడుపుతో హెర్బల్ టీ తాగితే మీరు ప్రయోజనాలను పొందుతారు.రోజువారీ ఆహారంలో మజ్జిగను తప్పని సరిగా చేర్చుకోవటం కూడా థైరాయిడ్ బాధితులకు మంచి ఫలితాలు ఇస్తుంది. . మజ్జిగ గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హైపోథైరాయిడిజంలో మంటను తగ్గిస్తుంది. ఎందుకంటే మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి.పాలు, పసుపు కలిపి తాగటం థైరాయిడ్ బాధితులకు మంచి ఉపశమనం అంటున్నారు నిపుణులు. వేడి పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగాలి. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అంతేకాకుండా, పసుపులో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ డ్రింక్ పోషక విలువలను పెంచుతుంది. థైరాయిడ్ సమస్యలకు పసుపు పాలు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది.ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను వేసి బాగా కలుపుకుని తాగాలి. ఆల్కలీన్ స్వభావం కలిగిన ఈ పానీయం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అలాగే మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్రావాన్ని కూడా నియంత్రిస్తుంది.థైరాయిడ్ బాధితులకు క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ తీసుకోవడం మంచిది. మజ్జిగలో ఫైటోన్యూట్రియెంట్స్, లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. థైరాయిడ్ సమస్యలకు పసుపు పాలు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది.ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను వేసి బాగా కలుపుకుని తాగాలి.


## తెల్ల రక్తకణాలను పెంచే వెలగపండు..!



భారతీయులకు వెలగపండు అంటే తెలియని వారంటూ ఎవరూ ఉండరు. ముఖ్యంగా వినాయకుడికి ఇష్టమైన పండు గా వీటిని మనం పెడుతూ ఉంటాము. ఇందులో ఉండే విటమిన్-C పుష్కలంగా ఉంటుంది.ముఖ్యంగా ఇమ్యూనిటీ బూస్ట్ కూడా పెంచేలా చేస్తుంది. ఇది ఆరోగ్యాన్ని కూడా కాపాడేలా చేస్తాయి. ఇందులో ఉండేటువంటి ఖనిజాలు, పొటాషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి. అలాగే కాల్షియం కూడా ఎముకలో ఆరోగ్యంగా ఉండేలా సహాయపడతాయి. అందుకే వెలగపండుని కనీసం నెలలో ఒకసారైనా తినాలని నిపుణులు తెలియజేస్తూ ఉంటారు.వెలగ పండులో ఉండే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనం జీర్ణ వ్యవస్థను మంచిగా ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా ఇందులో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. పెద్దపేగు ఆరోగ్యంగా ఉండేలా వెలగపండు సహాయపడుతుంది.వెలగపండు తినడం వల్ల మలబద్ధ సమస్య కూడా తగ్గిస్తుంది. ఇందులో ఫైబర్ కంటెంట్ కూడా ఎక్కువగా ఉండటంవల్ల ట్యానీన్స్ మలబద్ధక పేగు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందట.వెలగపండుని డైట్ లో చేర్చుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గవచ్చు.

# జొన్నరొట్టెలు తినడం వల్ల లాభాలు..!

మన చుట్టూ పండేటువంటి వాటిలో కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేసే తృణధాన్యాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా ఈ ధాన్యాల వల్ల మనకు చాలా లాభాలు కూడా ఉంటాయి. అలాంటి వాటిలో జొన్నలు కూడ ఒకటి.చాలా మంది వీటితో రొట్టెలు వంటివి చేసుకుంటూ ఉంటారు. ఎక్కువగా షుగర్ వ్యాధిగ్రహస్తులు కూడా వీటిని తింటూ ఉంటారు. ఈ జొన్నల వల్ల మనం అధిక రక్తపోటు సమస్యలను మలబద్ధకం ఇతరత్తర సమస్యలను కూడా నివారించుకోవచ్చు.జొన్నలు ఎక్కువగా ఆఫ్రికా వంటి ప్రాంతాలలో ఎక్కువగా పండుతాయి. జొన్న పిండితో తయారు చేసిన వంటలను తినడం వల్ల మరిన్ని లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా జీర్ణ క్రియ మెరుగుపడడం గుండెపోటు రాకుండా ఉండడం బరువు తగ్గడం వంటి వాటికి ఉపయోగపడుతూ ఉంటాయి. జొన్నలలో ఎక్కువగా ప్రోటీన్ ఫైబర్ వంటివి లభిస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఫినాలిక్ సమ్మేళనాలు వంటివి ఈ జొన్నలలో లభిస్తాయి. శరీరంలోని కొండే పేగుల కదలికలను కూడా చురుకుగా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఫైబర్, గట్ వంటి బ్యాక్టీరియాను అభివృద్ధి చేయడానికి ఈ జొన్నలు సహాయపడతాయి. జొన్నలతో తయారు చేసినటువంటి ఆహారాన్ని తినడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. శరీరంలో ఉండే వ్యర్థ కొవ్వు పదార్థాలను నియంత్రించడానికి చాలా సహాయపడతాయి. జొన్న లో ఉండే ఫినాలి యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండేటువంటి మంట అధిక ఒత్తిడిని సైతం తగ్గించడానికి సహాయపడతాయి. ముఖ్యంగా జొన్న రొట్టెలను తినడం వల్ల అధిక బరువు సమస్య నుంచి



బయటపడవచ్చు ఇందులో ఉండే ఫైబర్ ప్రోటీన్ ల వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయి. కాబట్టి ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలు కూడా వీటిని తినడం మరింత మంచిది. జొన్న రొట్టెలు కాల్చేటప్పుడు కాస్త నువ్వు గింజలు కూడా రొట్టెల మీద చల్లుకొని తినడం వల్ల మరింత టేస్ట్ గా ఉంటాయి. వీటితోపాటు మరిన్ని పోషకాలు కూడా లభిస్తాయట. ముఖ్యంగా జీర్ణ క్రియ మెరుగుపడడం గుండెపోటు రాకుండా ఉండడం బరువు తగ్గడం వంటి వాటికి ఉపయోగపడుతూ ఉంటాయి. జొన్నలలో ఎక్కువగా ప్రోటీన్ ఫైబర్ వంటివి లభిస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఫినాలిక్ సమ్మేళనాలు వంటివి ఈ జొన్నలలో లభిస్తాయి. శరీరంలోని కొండే పేగుల కదలికలను కూడా చురుకుగా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఫైబర్, గట్ వంటి బ్యాక్టీరియాను అభివృద్ధి చేయడానికి ఈ జొన్నలు సహాయపడతాయి. జొన్నలతో తయారు చేసినటువంటి ఆహారాన్ని తినడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. శరీరంలో ఉండే వ్యర్థ కొవ్వు పదార్థాలను నియంత్రించడానికి చాలా సహాయపడతాయి.

గరుడ వార్త
శనివారం, ఏప్రిల్ 27, 2024




# కల్కిలో అశ్వత్థామగా అమితాబ్

మహాభారతంలోని ఒక పాత్ర అశ్వత్థామ. సప్త చిరంజీవులుగా పేరుగాంచిన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశు రాముడులలో అతను ఒకడు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ఇందులో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నట్లు తెలుపుతూ ఆయన పాత్రను పరిచయం చేసింది. శరీరంపై గాయాలతో, చిరిగిన వస్త్రాలు కట్టుకుని అమితాబ్ కనిపించారు. ఒక షాట్‌లో యంగ్ అమితాబ్ నుదుటిపై మణి కనిపిస్తుంది. 'ద్వాపర యుగం నుంచి దశావతారం కోసం ఎదురు చూస్తున్నా. ద్రోణాచార్య తనయుడు అశ్వత్థామని..' అని అమితాబ్ చెప్పడంతో ఇంతకీ ఎవరాయన అని నెటిజన్లు గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు.

శ్రీకృష్ణుడు అతనికి ఇచ్చిన శాపం ఏంటన్న ఆసక్తి నెలకొంది.

పాండవులు, కౌరవులకు గురువైన ద్రోణుని ఏకైక కుమారుడు అశ్వత్థామ. అతడి తల్లి కృపి. ద్రోణుడి తపస్సుకు మెచ్చి, శివుని వరం వల్ల అతడు నుదుటిపై మణితో జన్మిస్తాడు. ఆ మణి ప్రభావం కారణం ఇతర మానవులతో పోలిస్తే, ఆకలి, దప్పుల నుంచి రక్షణ పొందగలడు. అర్జునుడితో సమానంగా ధనుర్విద్యలో నైపుణ్యం సాధిస్తాడు.ద్రోణాచార్యుడు పాండవ సైన్యంపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ధర్మరాజు 'అశ్వత్థామ హతః..' అని గట్టిగా చెప్పి.. 'కుంజరః' అని నెమ్మదిగా అంటాడు. తన కుమారుడే మరణించాడనుకుని ద్రోణాచార్యుడు యుద్ధంలో అస్త్ర సన్యాసం చేస్తాడు. ఇదే అదనుగా భావించిన దృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యుడిని చంపేస్తాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో కర్ణ దుర్యోధనాదులు, ఇతర కౌరవ సైన్యాన్ని మట్టుబెట్టి మహాభారత యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. తండ్రి మరణం, స్నేహితులైన కౌరవులు నశించడం సహించలేకపోయిన అశ్వత్థామ తీవ్ర కోపంతో తన తండ్రి అనుగ్రహించిన బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని 'అపాండవీయం అవుగాక' అని ప్రయోగిస్తాడు. పోటీగా అర్జునుడు కూడా అదే అస్త్రాన్ని ప్రయోగిస్తాడు. పెద్దల సూచన మేరకు అర్జునుడు తన అస్త్రాన్ని వెనక్కి తీసుకుంటాడు. అశ్వత్థామ ప్రయోగంతో ఉత్తర గర్భం విచ్ఛిన్నమవుతుంది. అశ్వత్థామ కుటిల బుద్ధికి కోపోద్రిక్తుడైన శ్రీకృష్ణుడు అతడి తలపై ఉన్న సహజ మణిని తీసి శపిస్తాడు. 'ఒంటి నుంచి రక్తం కారుతూ దుర్గంధంతో, ఆహారం దొరక్క మండిపోతున్న శరీరంతో ఈ భూమ్మీదే తిరుగు' అని పేర్కొంటాడు.

బ్రహ్మశిరోనామకాస్త్ర ప్రయోగం వల్ల ఉత్తర గర్భంలో మరణించిన శిశువును కృష్ణుడు తన యోగమాయతో ప్రాణంపోసి బతికిస్తాడు.

# డబుల్ ఇస్మార్ ఆలస్యానికి ఎవరు కారణం ?



'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫ్లాపులు ఉన్నా, అతని కమిట్‌మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్‌తో రామ్‌కి బ్లాక్‌బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత 'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్‌లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'కు ఇంత రెమ్యూనరేషన్ అని ముందు మాట్లాడుకున్నా హీరోకి టోకెన్ అడ్వాన్స్ తప్ప ఇంకేమీ ఇవ్వలేదని సమాచారం. అయినా డబ్బుల కోసం చూడకుండా రామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి చేశారు. నిర్మాతలపై భారం తగ్గించడానికి ప్రాఫిట్ షేరింగ్ బేసిస్ మీద 'డబుల్ ఇస్మార్ట్' చెయ్యడానికి అంగీకరించాడట. ఇది అసలు మ్యాటర్ అని ఇన్సైడ్ వర్గాల నుంచీ సమాచారం.అయితే షూటింగ్ ఆగడానికి వేరే కారణాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్ అంత బాగోలేదు. డిజిటల్, శాటిలైట్ రైట్స్ ఊపు ఇంతకు ముందు ఉన్నట్లు ఇప్పుడు లేదు. ఎలక్షన్స్ సమయం కావడంతో ఫైనాన్స్ కాస్త కష్టంగా మారింది. అందువల్ల, షూటింగ్ ఆగిందని యూనిట్ సభ్యుల నుంచి సమాచారం.

# 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల



స్నేహితులైన టాలీవుడ్ హీరోలు అల్లరి నరేశ్,నాని 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల వేడుకలో సందడి చేశారు. నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రమిది. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌కు నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరేశ్ ఎక్కువగా తన చిత్రాల ఈవెంట్లకు నన్ను రమ్మని అడగడు. ఈ సినిమాకి పిలిచాడంటే అది తన మనసుకు ఎంత దగ్గరైందో అర్థమైంది. ఈ సినిమా టైటిల్‌తోనూ తనకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. నరేశ్‌ని కామెడీ నుంచి కాస్త బ్రేక్ తీసుకోమని ఒకానొక సమయంలో పట్టుబట్టా. తను ప్రతిభావంతుడు. అలాంటివాడు విభిన్న నేపథ్య కథల్లో నటిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే అలా చెప్పా. కానీ, ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ చూశాక 'ఇతడి కామెడీని నేను మిస్ అయ్యానా?' అని అనిపించింది. ఇతర జానర్ చిత్రాల మధ్యలో హాస్య ప్రధాన సినిమాలు ప్లాన్ చేసుకో అని నాని నరేశ్‌కు సూచించారు. అభిమానులు 'జెర్సీ' సీక్వెల్ గురించి అడగ్గా.. 'జెర్సీలో నా పాత్ర పూర్తయింది కదా. జెర్సీ 2 ఎవరితో చేస్తారో చేసుకోండి' అంటూ నవ్వులు పూయించారు. నరేశ్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల వారు కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది. చాలాకాలం తర్వాత కామెడీ ఫిల్మ్‌తో మీ ముందుకొస్తున్నా. ఈ వేసవిలో మిమ్మల్ని తప్పకుండా నవ్విస్తా అని అన్నారు. 'సుడిగాడు' సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.

# సమంత బాటలోనే కాజల్.. విషయమేంటంటే!

కాజల్ అగర్వాల్ సౌత్ ఇండియా ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. 2007లో తేజ లక్ష్మీ కళ్యాణం చిత్రంతో మొదలు పెట్టి తాజాగా సత్యభామ చిత్రం వరకు వరుసగా చిత్రాలు చేస్తూ గడిచిన 17 సంవత్సరాలుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తోంది.2020లో పెళ్లి తర్వాత సినిమాలను తగ్గించుకున్న ఈ సుందరి గతేడాది తెలుగులో భగవంత్ కేసరితో మరోసారి రెండో ఇన్నింగ్స్‌ను మొదలు పెట్టగా ప్రస్తుతం సత్యభామ అనే స్ట్రెయిట్ తెలుగు సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతుండగా, ఇండియన్ 2తో పాటు ఓ హిందీ చిత్రం కాజల్ చేతిలో ఉన్నాయి.

అయితే.. నేడు సౌత్‌లో యువ హీరోయిన్ల హవా పెరగడంతో వారి నుంచి పోటీనీ తట్టుకునేందుకు, మరిన్ని సినిమా ఆఫర్ల కోసం కాజల్ అగర్వాల్ మరో నటి సమంత ను పక్కాగా ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది.విడాకులు, ఆరోగ్య సమస్యలతో సినిమాలకు కొంతకాలం దూరంగా ఉన్న సమంతఈ మధ్య విహారయాత్రలు, ప్రమోషన్స్ అంటూ ఎన్నడు లేని విధంగా వేసుకునే బట్టల విషయంలో చాలా పొదుపు పాటిస్తూ వస్తోంది.

అంతేగాక వెకేషన్లకు వెళ్లినప్పుడు ఎలాంటి మోహమాటం లేకుండా బికినీ ఫోటోలను , వీడియోలను తన సోషల్ మీడియాలో పోస్టు చేస్తు అభిమానులను, నెటిజన్లను ఆకట్టుకుంటూ ఇంకా నేను యాక్టివ్‌గానే ఉన్నాననేలా హింట్స్ ఇస్తోంది.అదేవరుసలో.... ఇప్పుడు కాజల్ అగర్వాల్ కూడా సమంత బాటనే ఎంచుకుని నేను ఫీల్డ్‌లోనే ఉన్నా అనేలా తాజాగా తాను షేర్ చేసిన ఫొటోలను చూస్తే ఇట్టే అర్థమవుతోంది. పెళ్లై.. కుమారుడున్నా ఎలాంటి మొహమాటం లేకుండా కాజల్ రీసెంట్‌గా చేసిన ఫోటోషూట్ చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో అవి నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ఆ ఫొటోల్లో కాజల్ ను చూసి అభిమానులు ఒక్క సారిగా షాకవుతున్నారు. ఇప్పుడు ఇలాంటిషూట్లు అవసరమా అని కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నా మరికొంతమంది వాటిని ఆస్వాదిస్తున్నారు. అంతేగాక కాజల్ కూడా సమంత బాటలోనే పయనిస్తోందంటూ కామెంట్లు చేస్తున్నారు. మీరు ఆ చిత్రాలను ఓ సారి చూసేయండి.. ఆలస్యమెందుకు.





# ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో జై హనుమాన్




తేజ సజ్జ కీలక పాత్రలో ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హీరో ఫిల్మ్ 'హను-మాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు ఈ మూవీకి కొనసాగింపుగా 'జై హనుమాన్' రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తవగా, త్వరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మంగళవారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'జై హనుమాన్' మూవీని ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో వచ్చే ప్రతీ సినిమానూ ఐమ్యాక్స్ 3డీ వెర్షన్‌లోనే తీసుకురానున్నట్లు తెలిపారు. నిప్పులు కక్కుతున్న డ్రాగన్ ఎదురుగా హనుమాన్ నిలబడి ఉన్న పోస్టర్‌ను పంచుకున్నారు. ఇప్పటివరకూ చైనా మూవీలకే పరిమితమైన డ్రాగన్ కాన్సెప్ట్ ఇప్పుడు ఇండియా సినిమాలోనూ అలరించనుంది. మరోవైపు సీక్వెల్‌లో నటించే నటీనటుల ఎంపిక ప్రక్రియను కూడా ప్రశాంత్‌వర్మ వేగవంతం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న చిత్రం కావడంతో బాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటుల పేర్లను పరిశీలిస్తున్నారు. 'హను-మాన్' పూర్తిగా బడ్జెట్ పరిమితుల మధ్య తీసినా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఇంత తక్కువ బడ్జెట్ అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చారంటూ విమర్శకులు సైతం టీమ్‌ను మెచ్చుకున్నారు. రాబోయే 'జై హనుమాన్'కు ఆ ఇబ్బంది లేదు. దీంతో తొలి భాగాన్ని మించి ఉండేలా సినిమా తీయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో భారతీయ ప్రేక్షకులకు చక్కటి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

# సొంతంగా ఐటీఆర్ దాఖలు చేయాలనుకుంటున్నారా...?




ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయడానికి తుది గడువు సమీపిస్తోంది. అసెస్‌మెంట్ ఇయర్ 2024-25 లేదా ఆర్థిక సంవత్సరం 2023-24కి సంబంధించిన ఆన్ లైన్ ఐటీఆర్ ఫైలింగ్ ను ఆదాయ పన్ను శాఖ ఇప్పటికే ప్రారంభించింది. ముఖ్యంగా ప్రతి నెల జీతం పొందే వ్యక్తులు తమ ఐటీఆర్ ను ఫైల్ చేయడానికి ఫారం 16 కోసం వేచి ఉన్నారు. అయితే వారు ఈ ఫారం లేకుండా కూడా ఐటీఆర్ ఫైల్ చేసే అవకాశం ఉంది. పన్ను చెల్లింపు దారులు తమ సొంతంగా కూడా రిటర్న్ లను ఫైల్ చేసే అవకాశం ఉంది. మీరు కనుక అకౌంటెంట్ లేదా ఫైనాన్షియర్ అడ్వైజర్ సహాయం లేకుండా ఐటీఆర్ ఫైల్ చేయాలనుకునేవారు కొన్ని అంశాలను తప్పక తెలుసుకోవాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.. పన్ను రిటర్న్ ఫైల్ చేసేవారు సరైన ఐటీఆర్ ని ఎంచుకోవాలి. ఐటీఆర్ 1 అనేది వ్యాపార ఆదాయం లేని పన్ను దాఖలు చేసేవారికి సరళమైన ఫారమ్, అయితే ఐటీఆర్ 4 అనేది ఊహాజనిత పన్నును ఎంచుకునే పన్ను ఫైల్ చేసేవారికి వర్తించే సరళమైన ఫారమ్. అదే సమయంలో సరళీకృత ఫారమ్‌ల కోసం అనేక నిర్బంధ షరతులు ఉన్నాయి. ఆ షరతుల ఉల్లంఘన కారణంగా ఐటీఆర్-1 వర్తించకపోతే, మీరు ఐటీఆర్-2 (వ్యాపార ఆదాయం లేదు) లేదా ఐటీఆర్-3 (వ్యాపార ఆదాయం) సమర్పించవలసి ఉంటుంది. ఆర్థిక సంవత్సరం 2023-24 కు సంబంధించిన ఐటీఆర్ దాఖలు చేసేందుకు 2024, జూలై 31 నాటికి, అలాగే ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించిన ఐటీఆర్ దాఖలు చేయడానికి జూలై 2025నాటికి ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు పాత పన్ను విధానాన్ని లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే అవకాశం ఉంది. డిఫాల్ట్ పథకం కొత్త పన్ను విధానం. కొత్త పన్ను విధానంలో, నివాసి వ్యక్తి (నికర ఆదాయం రూ. 7 లక్షలకు మించని వ్యక్తి) సెక్షన్ 87ఏ కింద రాయితీని పొందవచ్చు. రాయితీ మొత్తం ఆదాయపు పన్నులో 100 శాతం లేదా రూ. 25,000 ఏది తక్కువైతే అది. పాత పన్ను విధానంలో, నివాసి వ్యక్తిగత పన్ను చెల్లింపుదారు (నికర ఆదాయం రూ. 5 లక్షల వరకు ఉంటుంది) సెక్షన్ 87ఏ కింద రాయితీని పొందవచ్చు. రాయితీ మొత్తం ఆదాయపు పన్నులో 100 శాతం లేదా రూ. 12,500, ఏది తక్కువైతే అది ఉంటుంది.

## హైదరాబాద్ కు రానున్న యునైటెడ్ వుయ్ ప్లే అపోలో ప్రయత్నాలకు మద్దతు అందించటం లక్ష్యం




**హైదరాబాద్ :** ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో టైర్స్ తమ ప్రతిష్టాత్మక గ్రాస్‌రూట్ ఫుట్‌బాల్ ప్రోగ్రామ్ యునైటెడ్ వుయ్ ప్లే (యుడబ్ల్యుపి)ని హైదరాబాద్ నగరానికి తీసుకురాబోతున్నట్లు ఈరోజు వెల్లడించింది. ఏప్రిల్ 28న నగరంలోని స్ట్రైకింగ్స్ ఫుట్‌బాల్ అకాడమీలో ట్రయల్స్ జరగనున్నాయి. యునైటెడ్ వుయ్ ప్లే ప్రోగ్రాం అనేది 16 నగరాలు మరియు ఆసియా పసిఫిక్లో మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికాలోని ముఖ్య దేశాలలో జరుగుతున్న ఒక ప్రాథమిక స్థాయి శిక్షణ మరియు ప్రతిభాభివృద్ధి కార్యక్రమం. మాంచెస్టర్ యునైటెడ్ మద్దతు అందిస్తున్న ఈ కార్యక్రమం, దేశవ్యాప్తంగా యువ ఫుట్‌బాల్ ప్రతిభను ప్రోత్సహించడం తో పాటుగా ఔత్సాహిక ఫుట్‌బాల్ ఆటగాళ్లను ఆడటం కొనసాగించడానికి ప్రేరేపించడం మరియు ప్రపంచ శిక్షణా పద్ధతులకు వారిని పరిచయం చేయడం అనే లక్ష్యంతో వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది. ఇటీవలనే కోల్‌కతాలో పూర్వ మాంచెస్టర్ యునైటెడ్ మరియు ఫ్రెంచ్ ఫుట్‌బాల్ ఆటగాడు లూయిస్ సాహా సమక్షంలో ప్రారంభమైన నాల్గవ ఎడిషన్, ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమాలతో చాలా పెద్దదిగా మరియు మెరుగ్గా ఉ ంటుందని వాగ్దానం చేసింది, ఇది భారతదేశంలోని 16 నగరాలు మరియు 25,000 మంది యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లకు చేరువకానుంది. గత రెండు నెలలుగా, ఈ కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా 600 కోచ్‌లను మాంచెస్టర్ యునైటెడ్ సాకర్ స్కూల్‌లతో అనుసంధానించింది, ఇక్కడ వారు మాంచెస్టర్ యునైటెడ్ పాఠ్యాంశాలు మరియు సర్టిఫికేట్‌లకు ప్రత్యేక శిక్షణ మరియు అవకాశాలను పొందారు. ఇప్పటికే దీని ద్వారా నిమగ్నమై ఉన్న 2000ం మంది ఆటగాళ్లతో 4 డిజిటల్ మాస్టర్‌క్లాస్‌లను నిర్వహించే పనిలో ఉంది. యునైటెడ్ వుయ్ ప్లే ప్రోగ్రామ్ కోసం మరింత తెలుసుకోవడానికి మరియు నమోదు చేసుకోవడానికి, ఆటగాళ్ళు చూడవచ్చు.

# యాక్సిస్ బ్యాంక్ లాభం రూ.7,599 కోట్లు.....




**ముంబయి :** ప్రైవేటు రంగ యాక్సిస్ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో రూ.7,599 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2022-23 ఇదే కాలంలో రూ.5,728.42 కోట్ల నష్టాన్ని నమోదు చేయడం గమనార్హం. సిటీబ్యాంక్ వ్యాపారాన్ని కొనుగోలు చేసిన ఫలితంగా, 2022-23 మార్చి త్రైమాసికంతో పాటు ఆ ఆర్థిక సంవత్సర గణాంకాల పైనా ప్రభావం పడిందని యాక్సిస్ బ్యాంక్ వివరించింది. 2023-24 మార్చి త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.35,990 కోట్లకు పెరిగింది. 2022-23 ఇదే కాల ఆదాయం రూ.28,758 కోట్లు మాత్రమే. ఇదే సమయంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 11% పెరిగి రూ.13,089 కోట్లకు చేరింది. ఇతర ఆదాయం 41% పెరిగి రూ.6,766 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 0.05% పెరిగి 4.06 శాతానికి చేరింది. స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 2.02% నుంచి 1.43 శాతానికి తగ్గాయి. 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ నికర లాభం 160% వృద్ధితో రూ.24,861.43 కోట్లకు చేరింది.

## మహిళలకు షాకింగ్ న్యూస్.. రూ.2 లక్షలకు చేరుకోనున్న తులం బంగారం ధర.. ఎప్పటి వరకో తెలుసా?



గత రెండు రోజులుగా బంగారం ధర తగ్గుముఖం పట్టినప్పటికీ, భారతదేశంలోని ప్రజలకు ఇది అత్యంత ఇష్టమైన ఆస్తులలో ఒకటి. ఇది గత కొన్నేళ్లుగా ప్రజలకు అద్భుతమైన రాబడిని ఇచ్చింది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం, 10 గ్రాముల బంగారం ధర 74,000 రూపాయలకు చేరుకోబోతోంది. ఏప్రిల్ 18, 2024న బంగారం ధర రూ.73,477కి చేరింది. దాదాపు 9 ఏళ్లలో బంగారం ధర 3 రెట్లు పెరిగింది. 2015లో 10 గ్రాముల బంగారం ధర రూ.24,740. అంతకుముందు 2006లో బంగారం ధర రూ.8,250. అంటే 9 ఏళ్లలో బంగారం ధర దాదాపు 3 రెట్లు పెరిగింది. అంతకుముందు 1987లో 10 గ్రాముల బంగారం ధర రూ.2,570 నుండి మూడు రెట్లు పెరగడానికి దాదాపు 19 సంవత్సరాలు పట్టింది. అంతకుముందు బంగారం ధర మూడు రెట్లు పెరగడానికి పట్టే సమయం వరుసగా 6 నుంచి 8 సంవత్సరాలు. ఇప్పుడు ప్రస్తుతం తలెత్తిన అతి పెద్ద ప్రశ్న ఏమిటంటే.. బంగారం ధర ఇప్పుడున్న స్థాయికి 3 రెట్లు అంటే రూ.2 లక్షలకు ఎప్పుడు చేరుతుందనేది. దీని గురించి తెలుసుకుందాం. ప్రస్తుత స్థాయి కంటే మూడు రెట్లు పెరగడం గురించి మాట్లాడితే, 10 గ్రాముల బంగారం రూ. 2 లక్షలకు చేరుకుంటుంది. అయితే ఈసారి ధర మూడు రెట్లు పెరగడానికి ఎంత సమయం పడుతుందనేది ముఖ్యమైన ప్రశ్న. బంగారం ధర ప్రస్తుత స్థాయికి 3 రెట్లు చేరుకోవడానికి ఎంత సమయం పట్టవచ్చో కూడా తెలుసుకుందాం. ఎల్‌కెపి సెక్యూరిటీస్‌కు చెందిన విపి రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది ఒక మీడియా నివేదికలో మాట్లాడుతూ.. ప్రపంచంలోని ఏ మూలలోనైనా తీవ్ర ఉద్రిక్తత ఉన్నప్పుడు లేదా అనిశ్చితి ఉన్నప్పుడు బంగారం ధరలు ఎక్కువగా పెరుగుతాయని చెప్పారు. అటువంటి బంగారం ధరలు ప్రస్తుత సమస్యలు ఎలా జరుగుతాయి అనేదానిపై ప్రభావం చూపుతాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాలు వంటి ప్రధాన ప్రపంచ మార్పులు బంగారం ధరలను గణనీయంగా ప్రభావితం చేయగలవని, తక్కువ వ్యవధిలో భారీ ధరల పెరుగుదలకు దారితీస్తుందని చారిత్రక డేటా సూచిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీ కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రూపాయి బలహీనతతో పాటు భౌగోళిక రాజకీయ సమస్యలు, అంటువ్యాధులు కూడా కనిపించాయని చెప్పారు. ఇవన్నీ కలిసి బంగారం ధర రూ.40,000 నుంచి రూ.70,000కు పైగా పెరిగాయి. గత 3.3 ఏళ్ల గ్యాప్‌ను పరిశీలిస్తే బంగారం ధర 75 శాతం పెరిగింది. 2014లో బంగారం ధర రూ.28,000గా ఉండగా, 2018లో బంగారం ధర రూ.31,250కి చేరింది. ఈ కాలంలో బంగారం ధర 12 శాతం మాత్రమే పెరిగింది. గత 9 ఏళ్లలో బంగారం ధర 9 రెట్లు పెరిగిందని త్రివేది చెప్పారు. మళ్లీ ఇలాగే జరిగే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటీవలి ట్రెండ్‌లను పరిశీలిస్తే, వచ్చే 7-12 ఏళ్లలో బంగారం ధరలు రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు, రంజాన్ తర్వాత, ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత, చైనా-తైవాన్ ఉద్రిక్తతలు కూడా అనిశ్చితి పరిస్థితిని సృష్టించగలవని ఇండియా బులియన్, జ్యువెలర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా మీడియా నివేదికలో తెలిపారు. ఈ రెండు అంశాలు, బంగారం భారీ పేపర్ ట్రేడింగ్ కాకుండా, ఆందోళన కలిగిస్తున్నాయి. దీని కారణంగా ఇప్పటికే బంగారం ధరలను ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయిలలో చూస్తున్నాము. ఈ అనిశ్చితి కారణంగా వచ్చే 6 ఏళ్లలో బంగారం ధరలు మూడు రెట్లు పెరిగే అవకాశం ఉందని, ఇది డి-డాలరైజేషన్‌కు దారితీస్తుందని ఆయన అన్నారు.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగిన బంగారం ధర..!




బంగారం ధరలో ప్రతీ రోజూ హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో ప్రతీ రోజూ బంగారం ధరలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఇక ప్రస్తుతం గోల్డ్ రేట్స్ ఓ రేంజ్‌లో పెరిగిపోతున్న తరుణంలో బుధవారం బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడినట్లు కనిపించినా తాజాగా గురువారం మళ్లీ ధరలు పెరిగాయి. అయితే ఈ పెరుగుదల స్వల్పమే అయినా బంగారం ధరలు తగ్గుముఖం పడతాయని అనుకుంటున్న వారికి కాస్త షాకింగ్ అంశంగానే చెప్పొచ్చు. ఇంతకీ గురువారం దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,610గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,810 వద్ద కొనసాగుతోంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,610కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,660గా ఉంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 67,310గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,430 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో 22 క్యారెట్స్ ధర రూ. 66,610, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,660 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో గురువారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,610గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,660 వద్ద కొనసాగుతోంది విజయవాడతో పాటు, విశాఖపట్నంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,610గానూ, 24 క్యారెట్ల గోల్ ధర రూ. 72,660గాను ఉంది. బంగారం ధరలో పెరుగుదల కనిపిస్తే వెండి ధరలో మాత్రం తగ్గుదల కనిపించింది. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈరోజు వెండి ధరలు తగ్గాయి. ఢిల్లీతో పాటు కోల్‌కతా ముంబయి, పుణెలో వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 82,800 వద్ద కొనసాగుతోంది. చెన్నై, హైదరాబాద్, కేరళ, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 86,300 వద్ద కొనసాగుతోంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,610కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,660గా ఉంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 67,310గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,430 వద్ద కొనసాగుతోంది.

## ప్రపంచంలోనే భారతదేశం 4వ స్థానం




మొత్తం ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతంగా ఎదగాలనే రేసులో అన్ని దేశాలు తమ సైన్యాన్ని బలోపేతం చేసేందుకు తమ రక్షణ బడ్జెట్‌ను నిరంతరం పెంచు కుంటున్నాయి. ఈ విషయంలో చైనా కూడా వెనుకంజ వేయలేదు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో, ఇతర ప్రాంతాలలో దాని ముప్పును పెంచడానికి, చైనా తన సైనిక వ్యయాన్ని నిరంతరం పెంచుతోంది. 2023 సంవత్సరంలో చైనా తన సైనిక వ్యయాన్ని 296 బిలియన్లకు పెంచింది. ఇది అమెరికా తర్వాత రెండవ అతిపెద్ద సైనిక వ్యయందారుగా మారింది. అలా చేయడం ద్వారా, బీజింగ్ తన సైనిక వ్యయాన్ని 2022తో పోలిస్తే 6 శాతం పెంచింది.

# 10, 12 తరగతులకు రెండు వార్షిక పరీక్షలు




పదవ, పన్నెండవ తరగతులకు వార్షికంగా రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించాలని, ఈ మేరకు సరైన విధివిధానాలను రూపొందించాలని సిబిఎస్ఇని కేంద్ర విద్యామంత్రిత్వశాఖను ఆదేశించింది. 202526 విద్యా సంవత్సరం నుంచి ఈ రెండుసార్లు పరీక్షల విధానం అమలులోకి తీసుకరావాలని కూడా తెలిపారు. విద్యార్థులలో పరీక్షల పట్ల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు, సిలబస్ భారం సమరీతిలో ఉండేలా చేసేందుకు చాలా కాలంగా ఈ పద్ధతిని తీసుకురావాలని విద్యా మంత్రిత్వశాఖ ఆలోచిస్తోంది. అయితే సెమిస్టర్ పద్ధతిని తీసుకువచ్చే ప్రసక్తే లేదని అధికారులు తెలిపారు. కాగా రెండుసార్లు పరీక్షల పద్ధతి నిర్బంధం ఏమీ కాదని , ఇది ఆప్షన్‌గా ఉంటుందని , రెండుసార్లు రాసిన విద్యార్థులకు ఎక్కువ మార్కులు వచ్చిన పరీక్షలను వర్తింపచేస్తారని, ఇక రెండు సార్లు పరీక్షలకు వెళ్లకుండా ఒకేసారి పరీక్షలకు కూడా వెళ్లే అవకాశం ఉంటుందని , రెండుసార్లు నిబంధన ఐచ్చికం అని ఇటీవలే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు.

# కశ్మీర్‌లో కుంగిపోయిన భూమి..

## 50 ఇండ్లు, విద్యుత్ కేంద్రం ధ్వంసం



జమ్మూ కశ్మీర్‌లో గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత ఓ చోట భూమి ఉన్నట్లుండి కుంగిపోయింది. రాంబన్ ప్రాంతంలో జరిగిన ఈ ఆకస్మిక అంతుపట్టని పరిణామంలో దాదాపు 50 ఇండ్లు , ఓ విద్యుత్ కేంద్రం ధ్వంసం అయ్యాయి. సమాచారం అందగానే ఇక్కడికి భూగర్భ శాస్త్ర నిపుణుల బృందం తరలివెళ్లింది. భూమి లోపలికి కూరుకుపోవడానికి దారితీసిన కారణాలను అన్వేషిస్తోంది. కాగా జిల్లా అధికారుల బృందం ఒకటి ఇక్కడికి చేరుకుంది. స్థానిక ప్రజలకు పునరావాసం, నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఈ ప్రాంతపు ఉన్నతాధికారి బసీర్ ఉల్ హక్ చౌదరి శుక్రవారం తెలిపారు. తమ ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతూ ఉండటం, భూమి కిందికి జారడంతో తాము భయాందోళనకు గురైనట్లు స్థానికులు తెలిపారు. ఏదో జరుగుతున్నదని తెలియగానే ప్రజలు తమ ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీయడంతో ప్రాణ నష్టం తప్పింది. స్థానికులను హుటాహుటిన సురక్షిత ప్రాంతాలకు, సహాయక శిబిరాలకు తరలించారు. గూల్‌కు దారితీసే మార్గంతో సంబంధాలు తెగిపోయినట్లు రాంబన్ అధికారులు తెలిపారు.

# అయ్యో రామా..!

## దేవుడి చుట్టూ ఓట్ల రాజకీయం..

## ఇక్కడ ఇదే సరికొత్త ట్రెండ్..

హైదరాబాద్: ఓటు కోసం కోటి తిప్పలు. అందుకే.. ఓట్ల ఆటలో కొత్తకొత్త వెర్షన్స్ పుట్టుకొస్తున్నాయి. అందితే జుట్టు పట్టుకోవడం.. పొట్టుపొట్టు తిట్టుకోవడం.. అందకపోతే దారి మార్చి.. గుళ్లో దూరి దేవుడి కాళ్లు పట్టుకోవడం.. అవసరాన్ని బట్టి దేవుడి మీదే ఒట్టేసి జనం సెంటిమెంట్‌తోనే గేమ్స్ ఆడుకోవడం. ప్రస్తుతానికి దేవుడి చుట్టూనే చక్కర్లు కొడుతోంది తెలుగు రాజకీయం. దీనికి పరాకాష్ట ఏంటంటే.. దేవుడినే అంపైర్‌గా పెట్టి జరుగుతున్న పొలిటికల్ ఫీట్లు. అయోధ్య రామయ్యతో మొదలు పెడితే గ్రామ దేవుళ్ళ వరకూ.. ఇక్కడ ఎవ్వరికీ మినహాయింపుల్లేవు. పొట్టుపొట్టు తిట్టుకుంటూ.. తిట్లతోనే ఓట్లు కురుస్తాయన్న భ్రమల్లోనే బతికేసిన రాజకీయాలోళ్లు ఆ రొటీన్ ఫీట్లతో బోరెత్తిపోయి అలసితి-సొలసితి అంటూ అంతర్యామి చెంతకు చేరుకోవడం.. దేవుడి మీద ఒట్లేసి జనంలోని డివైన్ సెంటిమెంట్‌ను మేల్కొలిపి.. ఆ విధంగా శాటిస్‌ఫ్యాక్షన్లు పొందడం కామన్. ఇప్పుడైతే వీళ్లు ఒట్లతో పోటెత్తడం చూస్తుంటే.. దేవుడి మీద డిపెండెన్సీలు బాగా ఎక్కువైపోయ్యాయా అనేవి మనకొచ్చే డౌట్లు. దేవుడే దిక్కు అంటూ పరమాత్ముడి చుట్టూ పొలిటికల్ పార్టీలు ప్రదక్షిణలు చేయడం కొత్త కాదు. అప్పుడప్పుడూ అందరూ చేసేవే. ఇప్పుడైతే ఆరు గ్యారంటీల సీజన్‌లో ఆరు పుణ్యక్షేత్రాల దగ్గర ఒట్టేసి మళ్లీ ఎన్నికల పరీక్షకు దిగిన సీఎం రేవంత్‌రెడ్డి.. యమా ట్రెండింగ్‌లోకొచ్చేశారు. సబ్జెక్టు-పంద్రాగస్టున రైతు రుణమాఫీ.. గ్యారంటీ నాది.. సాక్ష్యం మాత్రం దేవుళు.. అవతలి పార్టీ నేతల్ని, ముఖ్యంగా గులాబీ దళపతి కేసీఆర్‌ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి.. తిట్ల దండకాన్ని పీక్స్‌లోకి తీసుకెళ్లి.. అంతకంటే పైకి ఎక్కలేక.. ఎక్కి తొక్కడానికి ఏమీ లేక.. కిందకి దిగొచ్చేరా అనిపించింది నిన్నమొన్నటి రేవంత్‌రెడ్డి తీరు. కొడంగల్‌లో కార్యకర్తలతో మీటింగప్పుడు.. ఆయన మాటల్లో డిఫెన్స్ గేమేగా స్పష్టంగా కనిపించింది..? స్పీడ్ థ్రిల్స్-బట్ కిల్స్.. దూకుడు తగ్గించుము.. ఆగి-చూసి నడుపుము... అని ఎవరైనా చెప్పారా లేక.. తనకు తానే జ్ఞానోదయం చేసుకున్నారా..? ఏదైతేనేం.. ఇప్పుడు ద్యావుడా అంటూ గుళ్లూ... గుళ్లో దేవుళ్లమీదే రేవంత్‌రెడ్డి పూర్తి కాన్‌సన్‌ట్రేషన్. నాలుగైదు నెలల ముందే ఎన్నికలు.. దొరికిన వాళ్లందరి కాళ్లూ మొక్కి ఓట్లడుక్కుని కష్టపడ్డ జ్ఞాపకాలు ఇంకా చెదిరిపోనే లేదు.. ఇప్పుడు మళ్లీ ఎన్నికలొచ్చి నెత్తిన పడితే ఆ ఫ్రస్ట్రేషన్ ఎలా ఉంటుందో తెలంగాణలో ఆ మూడు పార్టీల నాయకుల మొహాల్లో కనిపిస్తోంది. రూలింగ్ పార్టీనైతే ఆరు గ్యారంటీల భూతం వెంటాడుతోందా? ఓటర్లలో విశ్వసనీయత తగ్గుతుందేమో అనే ఫికర్‌ని పెంచుతోందా? ఈ ఒత్తిడి ఫలితమే.. ఇలా ప్రమాణాలకు దారితీస్తోందా? గాడ్ ఈజ్ గ్రేట్ అనుకుంటూ దేవుళ్లు




చూపిస్తున్నారా? మొక్కినచోట మొక్కకుండా గ్రామదేవతల్ని కూడా ఒగ్గేదే లే అంటూ ప్రామిస్‌ల మీద ప్రామిస్‌లు చేస్తున్నారా? ఒక్కోచోటైతే సిట్యువేషన్ డిమాండ్ చేస్తే.. దేవుడిపై ఒట్లు.. బోనస్‌గా జీవుడిపై తిట్లు కూడా. డబుల్ డోస్ అన్నమాట. జనంలో దేవుడి సెంటిమెంట్‌ను ఎంత కదిలించారో ఏమో గానీ.. ఓట్ల కోసమే ఈ ఒట్ల రాజకీయం.. అనే విమర్శలకైతే దొరికిపోతోంది రేవంత్ సర్కార్. రేపటిరోజున నీ ఒట్లు తీసి గట్టున పెడితే.. ఆనక మా దేవుళ్లేమవ్వాలె.. అనే రివర్స్ సెంటిమెంట్లు కూడా లేకపోలేదు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చెయ్యలేక.. ప్రజల్లో చులకనైపోయి.. వ్యతిరేకత మూటగట్టుకుని, దాన్నుంచి తప్పించుకోడానికి, లోక్‌సభ ఎన్నికల్లో కొత్తగా లబ్ధి పొందడానికే రేవంత్‌రెడ్డి ఇలా గుడి బాట పట్టారా, అనేవి అపోజిషన్ సైడ్ నుంచి వినబడే రెడీమేడ్ సందేహాలు. అధికార పార్టీలో అభద్రతాభావం పెరిగిందా... అందుకే ఇలా జనంలో ఆధ్యాత్మిక భావన మీద ఆధారపడుతోందా.. అనే సందేహాలు ఇలా ఉండగానే.. ప్రమాణాల సీజన్ కొత్త మలుపు తిరిగింది. పంద్రాగస్టున జరగబోయే రుణమాఫీపై తెలంగాణ అమరవీరుల సాక్షిగా ప్రమాణం చేద్దాం రా అంటూ గన్‌పార్క్ వైపు టర్న్ ఇచ్చుకున్నాయి పార్టీలు.

# మాల్దీవుల సముద్ర జలాల్లో చైనా నౌక

మాలే : మాల్దీవుల జల్లాలోకి తిరిగి అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానపు పరిశోధనల నౌక వచ్చి చేరింది. 4500 టన్నుల బరువైన ఈ సముద్ర పరిశోధన నౌక ప్రవేశం సరిగ్గా దేశాధ్యక్షులుగా మెహ్మద్ ముయిజ్జు రెండోసారి మరింత బలీయ స్థితిలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే జరిగింది. ఈ దీవుల సముదాయపు దేశపు వివిధ రేవులలో నిలుస్తూ వచ్చిన రెండు నెలలకు ఇప్పుడు ఈ చైనా నౌక సముద్ర జలాల్లోకి చేరుకుంది. గురువారం ఉదయం చైనాకు చెందిన జియాంగ్ యాంగ్ హాంగ్ 03 భారీ నౌక మాల్దీవులకు చెందిన తిలఫుషి పారిశ్రామిక దీవుల నౌకాశ్రయానికి చేరుకుందని న్యూస్‌పోర్టల్ అధాధూ డాట్‌కామ్‌లో తెలిపారు. చిరకాలంగా భారత వ్యతిరేకత చాటుకుంటున్న ముయిజ్జు పార్టీ ఈసారి మరింత బలంగా అధికారంలోకి రావడంతో ఈ పార్టీ ప్రభుత్వం ఇక తన చైనా అనుకూల వాదాన్ని మరింతగా చాటుకుంటుందని ఈ నౌక రాకతో స్పష్టం అయింది.



# టిఎంసి నాయకుడి ఇంట్లో ఆయుధాలు, బాంబులు లభ్యం

కోల్‌కత: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అధికారులపై జనవరి 5న దాడి చేసిన కేసుకు సంబంధించి శుక్రవారం సిబిఐ అధికారులు పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలోని ఒక స్థానిక టిఎంసి నాయకుడి ఇంటిపై దాడి చేసి భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. టిఎంసి నాయకుడు షేక్ షాజహాన్ ఇంటికి వెళ్లేందుకు సందేశ్ ఖాళీ చేరుకున్న ఇడి అధికారులపై జనవరి 5న దాడి జరిగిన విషయం తెలిసిందే. ఇదే కేసుకు సంబంధించి శుక్రవారం హాఫీజుల్ ఖాన్ నివాసంలో సోదాలు జరిపిన సిబిఐ అధికారులకు బాంబులు, విదేశీ తుపాకులతోసహా పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించినట్లు వర్గాలు తెలిపాయి. బాంబులు ఉన్నట్లు ముందస్తు సమాచారం అందడంతో సందేశ్‌ఖాళీలోని సర్బేరియా ప్రాంతంలో ఉన్న హాఫీజుల్ ఖాన్ ఇంటిపై సిబిఐ అధికారులు దాడి జరిపినట్లు వర్గాలు తెలిపాయి. బాంబులను కనిపెట్టేందుకు తమ వెంట స్కానింగ్ పరికరాలను కూడా సిబిఐ అధికారులు తీసుకు వెళ్లినట్లు వర్గాలు చెప్పాయి. ఇడి అధికారుల బృందంపై దాడి తర్వాత 55 రోజులు పరారీలో ఉన్న షాజహాన్‌ను ఫిబ్రవరి 29న పోలీసులు అరెస్టు చేశారు. షాజహాన్‌పై భూకబ్జాలు, మహిళలపై లైంగిక దాడులకు సంబంధించిన అరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం షాజహాన్ జుడిషియల్ రిమాండ్‌లో ఉన్నాడు.

## కేఏ పాల్‌కు బాబూ మోహన్ ఝులక్..

# ఇదేం ట్విస్టరా బాబోయ్

హైదరాబాద్: మాజీ మంత్రి, సినీనటుడు బాబూమోహన్ వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేశారు. మధ్యాహ్నం వరంగల్ రిటర్నింగ్ అధికారి ఆఫీసుకు చేరుకున్న ఆయన నడుము నొప్పితో ఇబ్బంది పడగా.. స్టాఫ్ వీల్‌ఛైర్ ఏర్పాటు చేసి లోనికి పంపారు. రిటర్నింగ్ ఆఫీసర్ ప్రావీణ్యకు నామినేషన్ పత్రాలు అందజేశారు బాబుమోహన్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. కేఏ పాల్ ప్రజాశాంతి పార్టీ నుంచి నామినేషన్ వేస్తారనే ప్రచారం జరిగిందని మీడియా మిత్రులు ప్రశ్నించగా.. . బీజేపీ నుంచి బయటకు వచ్చాక.. కేఏ పాల్ కాఫీకి రమ్మంటే వెళ్లానని, అక్కడ పాల్ తనకు కండువా కప్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇచ్చారని వెల్లడించారు. తాను ఎలాంటి పార్టీ సభ్యత్వం తీసుకోలేదని, అదే రోజు ఆ పార్టీకి గుడ్ బై చెప్పానట్లు వివరించారు. వరంగల్‌లో కొందరు ఫాలోవర్స్ కోరిక మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశానట్లు తెలిపారు. కాగా, గత తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బాబూ మోహన్ బీజేపీ తరఫున ఆందోల్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో ఆయన పరాజయం పాలయ్యారు. అనంతరం వరంగల్ స్థానం నుంచి %దీబీూ% టికెట్ ఆశించినా.. హైకమాండ్ అందుకు నిరాకరించింది. దీంతో బీజేపీపై తీవ్ర విమర్శలు చేసి.. ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ తర్వాత ప్రజాశాంతి పార్టీ నుంచే బరిలో ఉంటారని అందరూ భావించారు. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ.. నామినేషన్ల చివరి రోజు ఆయన వరంగల్ స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో రిటైర్డ్ ఐజీ ప్రమేయం..

## సీపీ సంచలన విషయాలు వెల్లడి..

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు సమాజం మొత్తానికి హాని కలిగించేలా ప్రవర్తించారన్నారు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ టాపింగ్ కేసులో నలుగురు అరెస్ట్ అయ్యారు. ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధా కిషన్ రావులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణకు వచ్చిన వీరు ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే వీరిని అరెస్టు చేసినట్టు స్పష్టం చేశారు. త్వరలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐజి ప్రస్తుతం హైదరాబాదులో లేరని, ఆయన ఎక్కడున్నా సరే త్వరలో రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రిటైర్డ్ ఐజిపై ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఆ ప్రక్రియ సైతం జరుగుతుందని చెప్పారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం అన్ని కేసుల లాగా కాదని అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంపై అరడజన్ ప్రెస్‌నోట్‌లు ఇచ్చామని, ప్రస్తుతం ఈ కేసు గురించి లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని నిందితులు ఎవరైనా సరే తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. రెడ్ కార్నర్ నోటీసు అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కొంతమంది ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీస్ ఇచ్చారని ప్రచారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అలా ప్రచారం చేస్తే నిందితులు అలర్ట్ అయ్యి రెమెడీస్?ను కనుగొనే అవకాశం ఉందని శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సరైన సమయంలో ప్రెస్ మీట్ పెట్టి అన్ని వివరాలు వెల్లడిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు అరెస్టు అయ్యారు. ప్రస్తుతం నాంపల్లి కోర్టులో ఈ నలుగురు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వీరిపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు సైతం పోలీసులు నమోదు చేశారు. దీనిపై నాంపల్లి కోర్టులో ఇప్పటికే మెమో దాఖలు చేశారు. ఐటీ ఆక్ట్ సెక్షన్ 66(f)ను నలుగురు నిందితులకు అటాచ్ చేశారు. ఈ సెక్షన్ కనుక రుజువైతే జీవిత ఖైదీగా శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.



# జెకె బారాముల్లాలో ఎన్‌కౌంటర్..ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూ కాశ్మీర్ బారాముల్లా జిల్లాలో తీవ్రవాదులు, భద్రత బలగాలకు మధ్య తుపాకుల పోరు వరుసగ రెండవ రోజు శుక్రవారం కొనసాగగా ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు, ఇద్దరు సైనిక సిబ్బంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తర కాశ్మీర్ సొపోర్‌లోని చెక్ మొహల్లా నౌపోరాలోఎన్‌కౌంటర్ గురువారం మొదలైందని, రాత్రి విరామం తరువాత శుక్రవారం ఉదయం తిరిగి కాల్పుల పోరు సాగిందని వారు తెలియజేశారు. ఇంత వరకు ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారని అధికారులు తెలిపారు. తుపాకుల పోరులో గాయపడిన ఇద్దరు సైనిక సిబ్బందిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు వారు చెప్పారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com